నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
9 జూలై 2025


# డంపింగ్ యార్డ్ విషయంలో సమిష్టిగా పోరాడుదాం

- పార్టీలకు అతీతంగా మండల ప్రజల ప్రయోజనమే ముఖ్యం
- ప్రాంతం తర్వాతే రాజకీయాలు, పార్టీలు
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్మల గోవర్ధన్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి: గుమ్మడిదల:** డంపింగ్ యార్డ్ విషయంలో మేము రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తున్నామని, ప్రజల ప్రయోజనమే మాకు ముఖ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్మల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశం. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "డంపింగ్ యార్డ్ విషయంలో మేము మొదటి నుంచీ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తున్నాం. డంపింగ్ యార్డ్‌ను అడ్డుకునే ప్రయత్నంలో నే ప్రజలకు సహకారం అందించాం. ప్రస్తుతం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) మద్రాసు లో దాఖలైన పిటిషన్ నేడు విచారణకు వస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది," అని తెలిపారు. ఈ సమావేశం లో మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, నల్లవల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ దోమడుగు శంకర్, జేఏసీ నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

## స్థానిక సంస్థలు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయం మనదే



**నేటి సాక్షి మహబూబాబాద్ నరసింహుల పేట (భూక్యా రవినాయక్) జూలై 8 :** నరసింహుల పేట మండలం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ లో జరిగినది మండల స్థాయి ముఖ్య కార్యకర్తలు విస్తృత సాయి సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ ముఖ్య కార్యకర్తలు సీరియల్ మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు సమావేశంలో డోర్నకల్ మాజీ మంత్రి వర్యులు డి.ఎస్ రెడ్యా నాయక్ పాల్గొన్నారు బూటకప్పు హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోనికి వచ్చింది నెరవేర్చని లేని హామీలతో మభ్యపెట్టిన పుష్పార్టీకి స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో గట్టి గుణపాఠం తప్పదు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘోరమైన ఓటమి ఖాయమని తేల్చి చెప్పిన సునీల్ కనుగోలు ముందుగా జెడ్పీటీసీ ఎంపీటీసీ పెట్టి సర్పంచ్ ఎన్నికలకు వెళితే మంచిదని సలహా ఎన్నికల కోసమే రైతు భరోసా ఇస్తున్నారని అభిప్రాయపడుతున్న రైతులురుణమాఫీ, సన్నలకు బోనస్, వడ్ల కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వకపోవడం తో మరింత అసహనంలో ప్రజలు తులం బంగారం, నెలకు రూ. 2500 మహాలక్ష్మి పథకం లేకపోవడం తో మహిళల్లో నిరాశ పదుల సంఖ్యలో కూడా పూర్తి కానీ ఇందిరమ్మ ఇండ్లు, బ్యాంకు ఖాతాల్లో పడని గ్యాస్ పైసలు దారుణంగా పడిపోయిన రియల్ ఎస్టేట్, యువ వికాసం గల్లంతు, చేయూత చెట్టు ఎక్కింది. మండల బి ఆర్ఎస్ అధ్యక్షుడు దేవేందర్ బండ బిక్షం రెడ్డి నెలకుర్తి నరసింహారెడ్డి నెలకుర్తి సత్తిరెడ్డి జాటోత్ దేవేందర్ అల్లిపురం రవీందర్ రెడ్డి వీరస్వామి అల్లిపురం జైపాల్ రెడ్డి లింగమల్లు కొమ్ము మధు కర్ణం శ్రీకాంత్ గంట మహేష్ బండి రమేష్ గుగులోతు రవి నాయక్ కుంభం సువీ ర్ రెడ్డి అజ్మీర హెూలీ నాయక్ లింగ నాయక్ కొమురెల్లి బొల్లం రమేష్ చంద్రారెడ్డి సోషల్ మీడియా అధ్యక్షులు మారపంగు వీరన్న బానోత్ సురేష్ బి ఆర్ఎస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మొక్కలే మానవ మనుగడకు మూలం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

### ప్రాణ యోగ ఆశ్రమంలో వృక్షారోహణ-2025 కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రపురం** : కుప్పం బాదూరు, జులై 8 : మానవ మనుగడకు మొక్కలే మూలాధారమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. మంగళవారం రామచంద్రపురం మండలం, కుప్పంబాదురు సమీపంలోని ప్రాణ యోగ ఆశ్రమంలో వృక్షారోహణ ౨2025 కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రాణ యోగ ఆశ్రమ పీఠాధిపతి కైలాస్ గురూజీతో కలిసి జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ప్రాణ యోగ ఆశ్రమ నిర్వాహకులు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ రోజున ప్రాణాయోగ ఆశ్రమం చూస్తే ఎంతో ఆహ్లాదకరంగా ప్రశాంతమైన వాతావరణం కలిగి ఉందని తెలిపారు. ఇటువంటి ప్రదేశానికి వస్తే రోజువారి దైనందిత జీవితంలో ఉన్నటువంటి ఒత్తిడి నుంచి బయటపడవచ్చు అని తెలిపారు. ఈ ప్రాణయోగ ఆశ్రమాన్ని నూతన టెక్నాలజీతో నిర్మించడం కారణంగా ఇక్కడి వాతావరణం లో కార్బన్ శాతం తగ్గించబడి ఆక్సిజన్ లెవెల్ ఎక్కువగా ఉన్నదని తెలిపారు. అడవులు నాశనమైన ప్రదేశాలలో మళ్లీ చెట్లు నాటి పకృతినీ పునః స్థాపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అడవులలో మొక్కల పెంపకానికి ముందు కొచ్చిన ప్రాణ యోగ ఆశ్రమ పీఠాధిపతి కైలాస్ గురూజీకి అభినందనలు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందించడం కోసం కృషి చేస్తే పర్యావరణ పరిరక్షణ, సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చునన్నారు. అనంతరం ప్రాణ యోగ ఆశ్రమం ఆధ్వర్యంలో వేప, మర్రి చెట్లు నాటారు. ఆశ్రమం పక్కన ఉన్న ఫారెస్ట్ భూమిలో పచ్చదనాన్ని పెంపొందించడం కోసం 300 మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించడం హర్షనీయమన్నారు. ఆశ్రమ నిర్వాహకులు తెలంగాణ, తమిళనాడు, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వేలాది మందికి యోగ, ధ్యానం, ఆధ్యాత్మిక దైవచింతనలపై చక్కటి అవగాహన కల్పించడం సంతోషమన్నారు. ఈ రోజు ఈ అద్భుతమైన కార్యక్రమానికి ఆహ్వానించినందుకు ధన్యవాదాలు అని ఇది నాకు మంచి అనుభూతిని కలిగిస్తుంది అని తెలిపారు. ప్రాణ యోగ ఆశ్రమ పీఠాధిపతి మాట్లాడుతూ.. వృక్షాన్ని నాటడం అనేది భవిష్యత్తును నాటడమే అని అన్నారు. ఆధ్యాత్మిక చైతన్యంతో నాటినప్పుడు అది ఆధ్యాత్మిక కార్యంగా మారుతుందనీ, దీనివలన భూమికే కాదు జీవాత్మకు మహెూన్నతమైన ఉపయోగం కాగలదని తెలిపారు. వృక్షారోహణ 2025 అనేటువంటి కార్యక్రమం పకృతి పరిరక్షణతో పాటు ఆధ్యాత్మికతను సమాజంలో బలపరిచేలా శుభారంభం కానున్నదని అన్నారు. అనంతరం ప్రాణ యోగ ఆశ్రమంలో పరిశుభ్రత పచ్చదనాన్ని భక్తుల వసతి భవనాలు, గోశాలలను పరిశీలించారు. ప్రాణ యోగ ఆశ్రమ నిర్వాహకులు కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ను దుస్యాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ వృక్షరోహణ కార్యక్రమానికి తిరుపతి ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ, ఐఆర్ఎస్ అధికారిణి పాయల్ గుప్తా, డాక్టర్ సత్యనారాయణరాజు, ఎంపీడీవో ఇందిరమ్మ, డిప్యూటీ తహసిల్దార్ అన్వర్ భాష, ఏపీవో సుజాత, వ్యవసాయ శాఖ అధికారిణి మమత, వీఆర్వో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్ రాజశేఖర్ రెడ్డి

- మళ్లీ పుట్టి రావాలి రాజన్న...!
- దేవరకద్ర మండల యువజన కాంగ్రెస్ నాయకుడు చందు గౌడ్



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 8 :** ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మళ్లీ పుట్టి రావాలి రాజన్న(వైయస్ రాజశేఖర్ రెడ్డి) అని దేవరకద్ర మండల యువజన కాంగ్రెస్ నాయకుడు కోయిల్ సాగర్ చందూ గౌడ్ అన్నారు. దేవరకద్రలో మంగళవారం ఆయన మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమం తెలుగు ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మరపురాని మహానేత ద స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పాదయాత్రలో ప్రజల బాధలను వింటూ సంకల్పంతో సాగిన ప్రతి అడుగు ప్రజల గుండెల్లో ఆశలు నాటి ఆశయాలతో పాలన సాగించిన ఆదర్శ నాయకుడు వైయస్సార్ అని అన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలు కార్పొరేటర్ ఆసుపత్రిలో వైద్యం చేసుకున్నందుకు ఆరోగ్యశ్రీని, రైతు కళ్ళల్లో ఆనందం నింపడానికి ఉచిత విద్యుత్,రుణమాఫీ,ఇలాంటి సంక్షేమ పథకాలను సంకల్పం తో ప్రతి హృదయాల్లో చిరంజీవిగా నిలిచిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నానని యువజన కాంగ్రెస్ దేవరకద్ర మండల నాయకుడు కోయిల్ సాగర్ చందు గౌడ్ అన్నారు.

# పోలమ్మ దేవత బోనాల ఉత్సవాలు



**నేటి సాక్షి, నారాయణపేట,జులై 8 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో ని కోటపక్క వీధిలో వెలసిన శ్రీశ్రీశ్రీ పొలమ్మ దేవత బోనాల ఉత్సవాల కార్యక్రమాలను ధన్వాడ మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగ ఉత్సవాల సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటి నుండి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు తమ మొక్కలను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నీరటి నరసింహులు నాయుడు, వెంకటేష్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# పెచ్చులు ఊడుతున్న ఎస్సి వసతిగృహాము



**నేటి సాక్షి, నారాయణపేట,, జులై 8 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ దళిత హాస్టల్ వసతి గృహం ను గతంలో 1993లో నిర్మాణం చేయడం జరిగింది. ప్రస్తుతం ఈ హాస్టల్ భవనం పరిస్థితి గోరంగా మారిందని చూసిన మండల ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఇట్టి హాస్టల్ భవనము పెచ్చులు ఊడుతున్నాయి. గతంలో ఈ భవనానికి రెండు సార్లు మరమ్మత్తులు చేసేందుకు రెండుసార్లు టెండర్లు వేసిన ఎవరు ముందుకు రాలేకపోయారని పలువురు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ధన్వాడ ఎస్సి వసతిగృహాము మరమ్మతులు చేసేందుకు టెండర్లు వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు నారాయణపేట జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన




**నేటి సాక్షి, నారాయణపేట, జులై 8:** రైతులకు అవగాహన సదస్సు నారాయణపేట జిల్లాలోని మరికల్ రైతు వేదిక నందు రైతు సోదరులకు ఆయిల్ పామ్ సాగు పై బి ఏన్ ఈఎన్ రావు ఆయిల్ పామ్ శాస్త్రవేత్త వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ రహిమాన్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి పరుశు రాం, ఆయిల్ పెడ్ ఆఫీసర్ విజయ్, వ్యవసాయధికారులు రైతులు పాల్గొన్నారు.

# విగ్నేష్ విరాట్ హెూటల్ ను సందర్శించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 8 :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం కేంద్రంలోని హైవే రోడ్డు పక్కన ఇటివల ప్రారంభించిన విఘ్నేష్ విరాట్ టిఫిన్ సెంటర్ హెూటల్ ను జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మంగళవారం సందర్శించారు. ఆ హెూటల్ బృందం కోరిక మేరకు మాజీ ఎమ్మెల్యే ఆ హెూటల్ కు వెళ్లి విఘ్నేష్ టిఫిన్ సెంటర్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అక్కడున్న పరిశుభ్రతను చూసి వారిని ప్రశంసించారు. విఘ్నేష్ హెూటల్ నిర్వాహకులు నాణ్యమైన ఆహారం అందించాలన్న మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షించారు. పరిశుభ్రత, ఆహార నాణ్యత,విఘ్నేష్ సేవా దృక్పథం ప్రశంసనీయమని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ వారిని కొనియాడారు.

# జలకళ సంతరించుకుంటున్న కోయిల్ సాగర్ ప్రాజెక్టు




**నేటి సాక్షి, దేవరకద్ర జులై 8 :** దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ భారీ నీటిపారుదల ప్రాజెక్టులో మంగళవారం నీటి నిల్వ స్థోమత 22.6 ఫీట్లకు చేరింది. గత కొన్ని రోజులుగా జూరాల నుండి కృష్ణా జలాలను కోయిల్ సాగర్ కు తరలిస్తుండడంతో ప్రాజెక్టులో నీటిమట్టం క్రమేపి పెరుగుతుంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రాజెక్టులోకి కృష్ణా జలాలు తరలిస్తుండటంతతో కోయి-ల్ సాగర్ కు జలకళ వచ్చింది. దీంతో వివిధ ప్రాంతాల నుండి పర్యాటకులు కోయిల్ సాగర్ ను చూడడానికి ప్రాజెక్టు వద్దకు తరలివస్తున్నారు. దీంతో ప్రాజెక్టు నీటితో కలకళలాడుతుంది.

# వైఎస్సార్ సేవలు మరువలేనివి

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ చిత్రలేఅవుట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు సమర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ:-ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేసిన నిస్వార్థ నేతల్లో వైఎస్సార్ అగ్రగణ్యులు.మండు వేసవికైనా లెక్కచేయకుండా పాదయాత్ర చేసి రాష్ట్రానికి అభివృద్ధిని, కాంగ్రెస్ పార్టీకి తిరిగి అధికారాన్ని తీసుకొచ్చారు.ఆయన పేరు గుర్తుకు రాగానే మనకెదురవ్వేది పంచెకట్టు,అది ఆయన తెలుగు సంప్రదాయాల పట్ల ఉన్న గౌరవానికి నిలువెత్తు చిహ్నం.రాజకీయాల్లోకి అడుగుపెట్టినప్పటి నుంచీ పంచెకట్టును తన దైన డ్రెస్ కోడ్‌గా మార్చుకున్నారు.పేదల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన నేత ఆయన,అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# నిస్వార్థ నాయకుడు వైఎస్సార్

## ఆవుల యాదయ్య



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని నాగారం గ్రామపంచాయతీ చిత్రలేఅవుట్‌లో దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆవుల యాదయ్య మాట్లాడుతూ:-ప్రజాసేవకు తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన నిస్వార్థ నాయకుల్లో వైఎస్సార్ అగ్రగణ్యుడు అని కొనియాడారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించిన ధీశాలి ఆయనేనని,కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడంలో ఆయన పాత్ర మరువలేనిదని చెప్పారు.పంచె కట్టే ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,డబ్బుగూడ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్,మాణిక్యమగూడ ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు బొడ్డుమని దావీదు,కమ్మరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం

- తిరుపతి రూరల్ మండలం, దుర్గ సముద్రం నందు ఉపాధి హామీ పథకం ద్వారా రైతు పోలం లో కొబ్బరి చెట్లు నాటిన జిల్లా కలెక్టర్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి, జూలై 8 : జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో పెద్ద ఎత్తున పండ్ల తోటల పెంపకం కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం స్థానిక తిరుపతి రూరల్ మండలం దుర్గ సముద్రం నందు ముని కృష్ణయ్య పొలం లో కొబ్బరి చెట్లు నాటడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 5 ఎకరాలు లోపు ఉన్న ఎస్ సి ,ఎస్ టి, చిన్న , సన్న కార రైతులు ఈ ఈ పథకానికి అర్హులు అని తెలిపారు. జిల్లా లో ఈ రోజు 500 ఎకరాలలో కొబ్బరి చెట్లు నాటేల లక్ష్యంగా చేసుకొని నాటడం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో ఈ పథకం కింద ఒకే రకమైన పంటల పెంపకం కాకుండా రైతులకు నచ్చిన విధంగా వివిధ రకాల పండ్ల తోటల పెంపకం చేపడుతున్నామని తెలిపారు.. పండ్ల తోటల పెంపకానికి నిర్వహణ ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది అని తెలిపారు. అనంతరం రైతు పొలంలో సమీపంలో చేపట్టిన పశువుల నీటి తొట్టెను పరిశీలించి వేసవికాలంలో పశువులకు దాహం తీర్చేందుకు చాలా ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, తాసిల్దార్ రామాంజనేయులు నాయక్, ఎంపీడీవో రామచంద్ర తెలుగు దేశం పార్టీ నాయకులు ఊరిబిండి మునిశేఖర్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఇండ్లలో చదివే మూలను ఏర్పాటు చేసుకోవాలి

## ప్రధానోపాధ్యాయురాలు కవిత



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 8:** ప్రతి ఒక్కరు తమ ఇళ్ళలో విద్యార్థుల చదువు కోసం ఒక చదివే మూలను ఏర్పాటు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు కవిత అన్నారు. దేవరకద్ర మండలం పెద్ద రాజమూర్ ఎంపి యుపిఎస్ పాఠశాలలో మంగళవారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల (పిటిఎం) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత మాట్లాడారు. ఇండ్లలో ఏర్పాటు చేసుకునే చదువు మూలలో చదువుకు సంబంధించిన వివిధ సామాగ్రి మరియు ఆ గది పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దీని ఏర్పాటుకు తల్లిదండ్రుల సహాయం ప్రోత్సాహం విద్యార్థులకు చాలా అవసరం అన్నారు. అలాగే ఉపాధ్యాయులు మాట్లాడుతూ మీ పిల్లలకు ఉపాధ్యాయులు ఇచ్చినటువంటి ఇంటి పనులు హెూంవర్క్ చేసుకుంటున్నారా.. లేదా.. అనే విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలన్నారు. తమ పిల్లలపై తల్లిదండ్రుల ఆజమా యిషి పెట్టాలన్నారు. ప్రతిరోజు కాస్త సమయాన్ని తమ పిల్లల కోసం తల్లిదండ్రులు కేటాయించాలన్నారు. కాసేపు వారితో మాట్లాడడం, కొన్ని మంచి విషయాలు తెలియచేయడం, వారితో కలిసి ఆడటం వంటి పనులను తల్లిదండ్రులు చేయాలని సూచించారు. పాఠశాలలో జరుగుతున్నటువంటి వివిధ కార్యక్రమాల గురించి, పాఠశాల పరిశుభ్రత గురించి విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత గురించి, అదే విధంగా పిల్లల ప్రవర్తనలో గాని, చదువు విషయంలో గానీ వచ్చే మార్పును తల్లితండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. ఆ విషయాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు తల్లితండ్రులు తెలియజేయాలని కోరారు. పిల్లలకు మంచిగా చదువులు నేర్పించే బాధ్యత తమపై ఉందని ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.శంకర్, కే.వెంకటేశ్వర్లు లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి, సంరక్షించాలి



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వన మహెూత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ స్వయంగా మొక్కలు నాటడం జరిగింది. మరియు మహిళా సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని మనిషికి ఒక మొక్క అనే నినాదం తో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వన మహెూత్సవం - 2025 కార్యక్రమాన్ని నిన్న గౌరవ ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారని తెలిపారు.ప్రతి ఆడబిడ్డ ఇంట్లో కనీసం రెండు మొక్కలైనా నాటాలని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి ఆడబిడ్డ రెండు మొక్కలు నాటితే రాష్ట్రం ఆకుపచ్చ తెలంగాణగా మారుతుందని, మనం చెట్టును కాపాడితే, చెట్టు మనల్ని కాపాడుతుంది. ఆడబిడ్డలు ఇంట్లో పిల్లలను పెంచుతున్నట్టుగానే ఇంటి ఆవరణలో కనీసం రెండు మొక్కలను నాటాలి. ప్రకృతిని కాపాడుకుంటే ప్రకృతి మనల్ని కాపాడుతుందని, అనుభవంతో నేర్చుకున్న పాఠాలు. అమ్మ పేరు మీద పిల్లలు మొక్కలు నాటాలన్న తరహాలోనే, పిల్లల కోసం అమ్మ కూడా రెండు మొక్కలు నాటాలని, అలా చేస్తే తెలంగాణ మొత్తం హరితవనంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, అకౌంటెంట్ ఆఫీసర్ శివ కుమార్, ఇన్చార్జి రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా సిబ్బంది టి.ఎం.సి శ్రీరాం, సి.ఓ లు సంధ్యా, గంగారాణి, మహిళా సంఘాల సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ప్రదాత..అన్నదాతల ఆత్మబంధువు..!

## రాయికల్ లో ఘనంగా వైఎస్సార్ జయంతి



**నేటి సాక్షి, రాయికల్ :** సంక్షేమ పథకాల ప్రదాత ...అన్నదాతల ఆత్మబంధువు మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్సార్ని కాంగ్రెస్ పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మ్యాకల రమేష్, గోపి రాజారెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను వైఎస్ విగ్రహానికి,చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ,104,108 సేవలు ప్రవేశపెట్టి నిరుపేద ప్రజల ప్రాణాలను కాపాడారని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్,వ్యవసాయ పనిముట్ల రాయితీ,జలయజ్ఞం ఇలా ఎన్నో పథకాల రూపంలో ఆయన ఎప్పటికీ చిరంజీవేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు కొయ్యడి మహిపాల్, షాకీర్, బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య, తంగేళ్ల రమేష్, షంషీర్, తలారి రాజేష్,మున్ను,హరీష్ రావు, రాజు దొర, వకీల్ మురళి, మంద రమేష్, కడకుంట్ల నరేష్, రాకేష్ నాయక్, ఏలేటి రాజేందర్, భూక్యా నందు, కొత్తపెల్లి గోపాల్, భూమా గౌడ్, బత్తిని నాగరాజు, రాజీవ్, సాగర్, రాంకీ, సంతోష్, రాజేష్, రాజారెడ్డి, కాటిపెల్లి రాంరెడ్డి, మసుద్ ,రవి,కటుకం సాయి, సంతోష్, శివ, రాజేష్, కిశోర్, రాజారెడ్డి, నవీన్, తిరుపతి, షాబీర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు , గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు ఇన్చార్జీలు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మూటపల్లి లో.రాయికల్ మండలం మూటపల్లి గ్రామంలో స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎం దివంగత డాక్టర్: వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశానుసారం మనబట్టి (చౌరస్తా) వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
9 జూలై 2025


# త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు కసరత్తు

- అందరి ఆసక్తి "రిజర్వేషన్ల పైనే.."
- హైకోర్టు ఆదేశాలతో గ్రామాల్లో నెలకొన్న సందడి
- నరాలను గ్రామస్థాయిలో నిరూపణకు ఆశావహుల
- రిజర్వేషన్ల తర్వాతే స్థానం తేల్చుకోవాలని నేతల భావన

నేటి సాక్షి లక్షెట్టిపేట (రేగుంట ప్రసాద్) :ప్రత్యేక కథనం :ఓవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆరాటం.. మరోవైపు తమకు పట్టు ఉన్న గ్రామం, వార్డు రిజర్వేషన్ ఎలా ఉంటుందోనన్న ఆందోళన.. వెరసి ఆశావాహులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరో మూడు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో గ్రామాల్లో చర్చ ఊపందుకుంది. జీపీలతో పాటు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణపైనా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో గ్రామం మొదలు మండల స్థాయి నేతల వరకు రిజర్వేషన్లపై అంచనాల్లో నిమగ్నమయ్యారు. ఓవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆరాటం.. మరోవైపుతమకు పట్టు ఉన్న గ్రామం, వార్డు రిజర్వేషన్ ఎ ఉంటుందోనన్న ఆందోళన.. వెరసి ఆశావహులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరో మూడు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యాన గ్రామాల్లో చర్చ ఊపందుకుంది. జీపీలతో పాటు జెడ్పీటీ సీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణపైనా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలియడంతో గ్రామం మొదలు మండల స్థాయి నేతల వరకు దృష్టి సారించి రిజర్వేషన్లపై అంచనాల్లో నిమగ్నమయ్యారు. గ్రామ పంచాయతీల్లో వార్డులు, సర్పంచ్ల రిజర్వేషన్ల మార్పుతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. గత ఎన్నికల నాటి రిజర్వేషన్లలో కాస్త మార్పు ఉంటుందా... సమూలంగా మార్పులు వస్తాయా అనే చర్చ సాగుతోంది. బరిలో నిల వాలనుకునే అభ్యర్థులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించిన నేపథ్యాన రిజర్వేషన్ల అంశంపై చర్చ జోరుగా సాగుతోంది. సర్పంచ్ పదవికి బరిలో ఉండాలనుకునే నేతల్లో ఈ ఆందోళన ఎక్కువగా ఉంది. ఎంచుకున్న వార్డు లేదా సర్పంచ్ స్థానానికి గెలిచే అవకాశమున్నా ఎవరికి రిజర్వు అవుతుందో తేలకపోవడంతో అది ఖరారయ్యాకే పోటీ చేయడమా కుటుంబీకులను రంగంలోకి దించడమా నిర్ణయించుకోవాలనే భావనలో ఉన్నారు.

## వాయిదాలు పడుతూ..

2019 ఏడాదిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1042 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా... ఆ ఏడాది ఫిబ్రవరి 2న పాలక వర్గాలు పగ్గాలు చేపట్టాయి. వీరి పదవీ కాలం 2024 ఫిబ్రవరి 1న ముగిసింది. దీంతో 16 నెల ల నుంచి గ్రామ పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి. ఎన్ని కల నిర్వహణకు ఎన్నికల సంఘం, ప్రభు త్వం ప్రయత్నాలు చేస్తుండగా.. రిజర్వే షన్లు ఖరారు కాకపోవడంతో వాయిదా పడుతూ వస్తోంది. ఇటీవల కోర్టు మూడు నెలల్లో ఎన్నికలు నిర్వహించాలని తీర్పు ఇవ్వడంతో గ్రామాల్లో ఆ దిశగా ప్రయత్నాలు మొదలయ్యాయి.

## రిజర్వేషన్ల చిక్కుముడి..

పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిశాక ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నా వార్డులు. సర్పంచ్ల రిజర్వేషన్ల మార్పుతో తో సాధ్యం కాలేదు. 2019 ఎన్నికల సందర్భంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభు త్వం గ్రామపంచాయతీ చట్టం - 2018ను తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం చేసిన రిజర్వేషన్లు పదేళ్ల పాటు కొనసాగాలి. అంటే ఈసారి కూడా అవే రిజర్వేషన్ల ప్రకారం నిర్వహించాల్సి ఉంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించడం తో రిజర్వేషన్లు మార్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంకోపక్క జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల ఖరారుపై బీసీ కమిషన్ కసరత్తు చేస్తోంది. చట్టసభలో బిల్లు ఆమోదం పొందడంతో రిజర్వేషన్ల మార్పు అనివార్యం కానుండగా.. ఈ ప్రక్రియ అలస్యం కారణంగా ఎన్నికలు వాయిదా పడుతూ వస్తున్నాయి.

## నెలరోజుల్లో తేలనున్న లెక్కలు..

కోర్టు తీర్పు నేపథ్యాన వచ్చే నెలరోజుల్లో వార్డులు, సర్పంచ్ల రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో మొత్తం 1042 గ్రామ పంచాయతీలు ఉండగా గత ఎన్నికల్లో అన్ని పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఇటీవల కొన్ని మున్సిపాలిటీలు కొత్తగా ఏర్పడ్డా యి. వీటిలో విలీన మైన జీపీ లు మినహాయిస్తే మిగిలిన పంచాయతీలకు ఎన్ని కలు జరగనున్నాయి. ఇందులో సర్పంచ్లు, వార్డు మెంబర్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాక గ్రామాల్లో రాజకీయాలు వేడెక్కనున్నాయి.

## ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై కూడా..

కోర్టు తీర్పుతో త్వరలోనే జీపీ ఎన్నికలు జరగనుండగా.. ప్రభుత్వం జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు సైతం నిర్వహిస్తుందని తెలుస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొత్తం 649 ఎంపీటీసీ స్థానాలు 60 జడ్పీటీసీ స్థానాలకు 2019 మే నెలలో ఎన్నికలు జరగ్గా.. పాలకవర్గాల గడువు తీరిపోయింది. అయితే ప్రస్తుతం ఎంపీటీసీ స్థానాలను కొన్ని పునర్విభజన చేశారు. పాత వాటితో పాటు కొత్త స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో పార్టీ గుర్తుపై ఈ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండడంతో ప్రధాన పార్టీలన్నీ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఎలాగైనా గ్రామాల్లో ఎన్నికలను స్వీప్ చేసి తమ పట్టు నిలుపుకోవాలని అధికార కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుండగా.. అధికార పార్టీ వైఫల్యాలు తమకు కలిసి వస్తాయని ప్రతిపక్ష పార్టీలు ఆ దిశగా తమ ప్రయత్నాలు చేస్తున్నాయి.


# అగ్రహారం అంజన్న భక్తులకు మెరుగైన సౌకర్యాలు

- అగ్రహారం అంజన్న ఆలయంలో రూ. 34.5 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ప్రతి మండలంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్ నిర్మిస్తాం హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ: ( కోక్కుల వంశీ ) :** అగ్రహారంలోని ఆంజనేయస్వామి ఆలయంతో పాటు దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వరస్వామి, దేవస్థానం అభివృద్దే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో మార్బుల్ ఫ్లోరింగ్ పనులు రూ.34.50 లక్షల సాండ్ ఫండ్ మంజూరు చేసి మంగళవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతరమంత్రుల సహకారంతో రాజన్న ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, దాదాపు 150 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నామని తెలిపారు. ఈ నెల మూడో వారంలో రూ.76 కోట్ల పనులకు టెండర్ కానున్నట్లు వివరించారు. అలాగే రోడ్డు విస్తరణ పనులు కూడా ఇటీవలే మొదలయ్యాయని తెలిపారు వీ.టీ.డీ.ఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమగ్ర ప్రణాళిక తో పనులు వేగవంతంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. రాజన్న ఆలయానికి భక్తుల తాకిడి రానురాను పెరుగుతోందని దానికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. భక్తుల సంఖ్య కనుగుణంగా ఆలయాన్ని విస్తరిస్తామని స్పష్టం చేశారు. భక్తుల రద్దీతో వేములవాడలో చిరు వ్యాపారులు, వ్యాపారులకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. అగ్రహారం అంజన్న ఆలయంలో ఇటీవల ప్రాకారం, ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేశామని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చొరవతోనే అంజన్న ఆలయ అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని అభినందించారు. అంజన్న ఆలయ ఆవరణలో కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో అన్ని వర్గాల పేదల శుభ కార్యక్రమాలకు ఉ పయోగపడుతుందని ఆర్థికంగా కూడా వారికి ఇబ్బంది కలగదని తెలిపారు. నియోజకవర్గం జిల్లాలోని ప్రతి మండలంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్ కట్టేందుకు ఆలోచిస్తున్నామని తెలిపారు. ఎస్.డీ.ఎఫ్ నిధుల నుంచి ఒక్కో ఫంక్షన్ హాల్ కు రూ. 10 లక్షలు కేటాయిస్తామని మిగతా నిధులతో కలిపి వాటి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు. దేశ ఆధ్యాత్మిక సాంప్రదాయాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. వేములవాడలో ఇటీవల వేద విద్యార్థులకు నాలుగు రోజులపాటు నాలుగు వేదాంశాల్లో పరీక్షలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ పరీక్షలకు దేశంలోని ఆయా ప్రాంతాల నుంచి 160 మంది వేద విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. గతంలో ఈ పరీక్షలు తిరుమల తిరుపతి దేవస్థానం లో జరిగాయని చెప్పారు. రాజన్న ఆలయ ఖ్యాతి దేశమంతా విస్తరిస్తోందని పేర్కొన్నారు. వేములవాడ రాజన్న ఆలయం, అగ్రహారం అంజన్న ఆలయం అభివృద్ధికి అంతా కలిసి ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్. అధికారులు సుదర్శన్ రెడ్డి, ఆలయ అధికారులు శ్రీనివాస్, పురోహితులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం



## ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు

నేటి సాక్షి( రేగుంట ప్రసాద్ )లక్షెట్టిపేట : ప్రభుత్వ నూతన ఆసుపత్రి ఈ నెల 13న ప్రారంభించ బోతున్నామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు అన్నారు. మంగళవారం నూతనంగా నిర్మించబడుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 13న ప్రభుత్వాసుపత్రిని ప్రారంభించబోతున్నాం దీనికి ఆరోగ్య శాఖ మంత్రివర్యులు రాజ నరసింహ వారితో పాటు వివిధ శాఖల మంత్రులు పాల్గొంటారన్నారు. ప్రారంభోత్సవ ఏర్పాట్లతో పాటు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం దండేపల్లి మండలం లో పర్యటన చేసి తాళ్లపేట్ లో బహిరంగ సభ ఉంటుంది అని, ఎన్నడూ లేని విధంగా జిల్లాలో పెద్ద ఎత్తున మంత్రులు పాల్గొని ప్రభుత్వం ఆసుపత్రిని ప్రారంభిస్తారన్నారు. 13వ తేదీన ఉదయం 11 గంటల 30 నిమిషాలకు ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన కోఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, జిల్లా ఆర్టియే మెంబెర్ అంకతి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, డీసీహెచ్ కోటేశ్వర రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# లిల్లీపూర్ గ్రామంలో వైఎస్సార్ జయంతి

### జయంతి వేడుకల్లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య,



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం లిల్లీపూర్ గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.వైఎస్సార్ కి దుబ్బచెర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం బాల్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య, విజయ్ రెడ్డి, సంజీవరెడ్డి, సుధాకర్, రాజు, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గొల్లూరి రాజు,బొల్లు కుమార్ యాదవ్,పాపయ్య మరియు అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# జన హృదయ విజేత, సంక్షేమ ప్రదాత..వైఎస్ రాజశేఖర్ రెడ్డి

### యూత్ కాంగ్రెస్ కందుకూరు మండల అధ్యక్షులు సొడపు వెంకటేష్ గౌడ్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలో...మహానాయకుడికి మా ఘన నివాళులు...ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ శమంత ప్రభాకర్ రెడ్డి మండల్ కోఆర్డినేటర్ అఫ్జల్ బేగ్. బీసీ సెల్ అధ్యక్షులు సరికొండ జగన్. మాజీ వార్డు సభ్యులు గుండ్ర సుధాకర్ రెడ్డి. సురసాని రాంరెడ్డి. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ప్రశాంత్. పుష్ప దర్శన్. మాజీ ఎంపిటిసి సరికొండ పాండు. మండల్ మైనార్టీ సీనియర్ నాయకులు మోహిన్. మండల్ వైస్ ప్రెసిడెంట్ అజీజ్. సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి పాండురంగారెడ్డి, పాండు గౌడ్, వరికుప్పల బాబు, శ్రీనివాస్ గౌడ్, నవీన్ కుమార్ ఫయాజు, మోటెరమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు పెరమల శేఖర్, గాదె కుమార్, యాదగిరి, పాముల కృష్ణ, ఎడ్ల కృష్ణ, జగదీష్ కురుమ. చిందం శ్రీకాంత్,నయ్యుము, తదితరులు పాల్గొన్నారు

# చదువుతోనే మంచి గుర్తింపు

### లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రంజిత్ కుమార్



**నేటిసాక్షి, రాయికల్ :** విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ద వహించి అభివృద్ధిలోకి రావాలని రాయికల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు, న్యాయవాది కొత్తపెల్లి రంజిత్కుమార్ అన్నారు. రాయికల్ మండలం ఇటిక్యాల్ మోడల్ స్కూల్, కాలేజీలో విద్యార్థులకు నోటుబక్కులు, పెన్నులు పంపిణీ చేసారు. డిస్టిక్ 320జి లయన్స్ క్లబ్ ఏర్పాటై పదేళ్లు అయినా సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ సింహారాజు కోదండ రాములు పిలుపు మేరకు సోమవారం దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపెల్లి రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థినులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, మెమొంటో లు అందించారు. స్థానిక ప్రైమరీ స్కూల్లో సుమారు 50 మంది విద్యార్థిని, విద్యార్థులకు నోటుబుక్కుల, పెన్నులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి బొడుగం అంజిరెడ్డి, ఆదిరెడ్డి, మండలోజు శ్రీనివాస్, కనపర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం

## ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ-పభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** మిడ్ మానేర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి వేములవాడ అగ్రహారం వద్ద గల శ్రీ ఫంక్షన్ హాల్ లో మిడ్ మానేర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇల్లు కట్టుకొని ఖాళీ ప్లాట్స్ ఉన్నవారికి స్పెషల్ కోటా కింద 847 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో మంజూరు చేశామని, వీటిలో వేములవాడ నియోజక వర్గానికి కేటాయించిన 3500 ఇందిరమ్మ ఇండ్లను ఇప్పటికే పంపిణీ చేశామని, స్పెషల్ కోట కింద మిడ్ మానేరు నిర్వాసిత గ్రామాల ప్రజలకు నేడు 847 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని, మరో 3 వేల ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పెండింగ్ విచారణలో ఉన్నాయని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలో మిగిలిన వారికి తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. వేములవాడ అర్బన్ ప్రాంతంలోని ముంపు గ్రామాల రిజర్వాయర్ నిర్వాసితులకు తప్పనిసరిగా ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ముంపు గ్రామాల నిర్వాసితుల శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ఆ దిశగా మనమంతా సంయుక్తంగా పని చేయాలని అన్నారు. భారత దేశంలో ఎక్కడ కూడా పేదలకు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఖర్చు చేయడం లేదని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రమే పెద్ద ఎత్తున పేదలకు నిధులు మంజూరు చేస్తుందని అన్నారు.76 కోట్లతో వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఈ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ ప్రస్తుతం జరుగుతుందని అన్నారు. ధనిక రాష్ట్రం తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని ప్రభుత్వ విప్ ధ్వజమెత్తారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత పాలకుల హయంలో ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు. వైయస్సార్ జయంతి సందర్భంగా ఆయన హయాంలో ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. పేదలు చాలా కాలంగా ఎదురు చూస్తున్న నూతన రేషన్ కార్డుల జారీ చేస్తున్నామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారిని పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ముంపు గ్రామాల నిర్వాసితులకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వ్యాపార యూనిట్ల ప్రత్యేకంగా మంజూరు చేసేలా కృషి చేస్తామని ప్రభుత్వ విప్ తెలిపారు. పేదల పట్ల కారుణ్యం తో జిల్లా కలెక్టర్ పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్ ప్రశంసించారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, స్టేట్ రిజర్వు నుంచి మొట్టమొదటి సారిగా 5 వేల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వ విప్ మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితులకు ప్రభుత్వ విప్ ప్రత్యేక చోరువతో మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తర్వాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూ-ర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం 400 నుంచి 600 చదరపు గజాల లోపు మాత్రమే నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే చెల్లింపు లలో ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు.అమ్మ నాన్న చనిపోయిన కేసులలో పిల్లలకు ఆ ఇల్లు వచ్చేలా చూస్తామని అన్నారు. నేడు 847 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేస్తున్నామని, వీరు కొత్త సంవత్సరం లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ఇతర ప్రజా ప్రతినిధులు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, నాయకులు లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కీ నివాళులర్పించిన సుగుణ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మందమాల్లమ్మ చౌ రస్తా లో దివంగత మాజీ ముఖ్య మంత్రిస్వర్గీయ డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి జేయంతి సందర్బంగా అ మహనీయునికి గణనివాళ్లు అర్పించిన టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి మరియు కాంటెస్టెడ్ కార్పొరేటర్ లు సోమా భూపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యూత కాంగ్రెస్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డి, గుమ్మల్ల, రవీందర్ రెడ్డి అరుణ,అలె శ్రీనివాస్, మహిళా విభాగం బి బ్లాక్ ప్రెసిడెంట్, భవనం పద్మారెడ్డి మహిళా విభాగం మహేశ్వరం నియోజకవర్గం జనరల్ సెక్రటరీ సుగుణమ్మ, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుక, చారి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు

# వైయస్ కి నివాళులర్పించిన...

## రంగారెడ్డి జిల్లా మాజీ మేయర్ చిరిగింత పారిజాత నర్సింహారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జెల్ పల్లి లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ పరిధిలోని అల్మాస్ గూడ వైఎస్ఆర్ పార్క్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరై డాక్టర్ వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచిపోయారని కొనియాడారు. 108, ఆరోగ్య శ్రీ లాంటి ఎన్నో పథకాల రూపకల్పన చేసి పేద ప్రజలకు సేవ చేసిన ఘనత ఆ మహనీయుడు డా. వైఎస్ఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# MLC దండే విఠల్ గారిని కలసిన పంచాయతీ రాజ్ E.E



**నేటి సాక్షి కాగజ్నగర్:**పట్టణం లోని ఎమ్మెల్సీ దండే విఠల్ గారి నివాసం లో ఆసిఫాబాద్ జిల్లా పంచాయతీ రాజ్ నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణ నాయక్ గారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చం అందజేశారు ఈ కార్యక్రమం లో కాగజ్నగర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌ను సంస్థాగతంగా బలోపేతం చేద్దాం

## కప్పాటి పాండురంగా రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే ముఖ్యలక్ష్యం గా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని తుక్కుగూడ మున్సిపాలిటీ సంస్థాగత ఎన్నికల సమన్వ యకర్త, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. మంగళవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కెఎల్ఆర్ ఆదేశాల మేరకు మహిళలు, యువతకు పార్టీలో సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ, వార్డు కమిటీలు, అనుబంధ విభాగాలు, ఇందిరమ్మ కమిటీలు వంటి శ్రేణుల నియామకాన్ని వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పార్టీ కోసం శ్రమించిన వారికి ప్రాధాన్యత ఇస్తామని, వారికి గుర్తింపు లభిస్తుందని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న ఆర్థిక విధ్వంసం, అవినీతి ,ప్రజా ధన దోపిడీ వంటి అంశాలను బహిరంగపరచడమే కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చక్కగా తెలియజేసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ముఖ్యంగా గడపగడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్య పథకాలు: మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ సేవలు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంపు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రేషన్ కార్డుల పంపిణీ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500కే వంట గ్యాస్ ,రైతుల రుణమాఫీ, రైతు భరోసా, బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, ఉద్యోగాల భర్తీకి టీఎస్‌పీఎస్సీద్వారా నోటిఫికేషన్లు, మహిళా సంఘాల కోసం ప్రత్యేక తోడ్పాటులు, ఈ సమావేశంలో మున్సిపాలిటీ మాజీ వైస్‌ఛైర్మన్ భవాని వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు జానకిరాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శివగల్ల, యాదయ్య, బోద పాండురంగా రెడ్డి, కోటగళ్ల రాజ్ కుమార్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సమంతా, బాస్కర్ రెడ్డి, ఎలగొండి పద్మ, మాజీ కౌన్సిలర్ కొండల్ యాదవ్, నాగిల్ల శేఖర్, శేకర్ రెడ్డి, శ్రీదర్ గౌడ్,మజర్ బాయి, అబ్దుల్ రహూఫ్, రవికుమార్ ,ఫైజల్ ఖాద్రీ, కప్పల రాజ్, అస్మా, అనీస్, నసీమ్, షెహనాజ్, సారా, బాదర్ ఉన్నీస, షకీర, హసీయ, ఫరీదా, కతీజ, అమ్జద్, నవీన్ గౌడ్, నియాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, తుక్కుగూడ మున్సిపాలిటీ పార్టీ సంస్థాగత ఎన్నికల సమన్వయకర్త

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

- ప్రభుత్వ రంగ సంస్థలను స్తంభింపజేస్తాం
- ప్రజా వ్యతిరేక బిజెపి విధానాలను ఎండగడుతాం
- మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ప్రజా సంఘాలు, వామపక్షపార్టీల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిపిఐ నారాయణ పిలుపునిచ్చారు. తిరుపతి గంధమనేని శివయ్య భవనంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ కార్పొరేట్లకు మేలు చేస్తూ పేద, మధ్య తరగతి ప్రజలను మభ్యపెడుతున్న వైనాన్ని సమ్మె ధ్వార ఎండగట్టి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామన్నారు. దేశ వ్యాపితంగా ప్రభుత్వం రంగ సంస్థలను స్తంభింపజేసి, కార్మిక, కర్షక, ఉద్యోగల పట్ల ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరును వ్యతిరే కిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకు ఉద్యోగులతో పాటుగా దేశంలోనే అనేక ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీల ఆధ్వర్యం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. నక్సలైట్లు స్వచ్ఛందంగా తమ కార్య కలాపాలను నిలిపివేస్తామని లిఖిత పూర్వంగా లేఖ విడుదల చేసినప్పటికీ కేంద్రం వారిపై భౌతికంగా రూపుమాపాలన్న తీరు అత్యంత బాధాకరమన్నారు. నక్సలైట్ల పేరుతో గిరిజన ప్రాంత వాసులను భయభ్రాంతులకు గురి చేసి అటవీ భూములను అప్పనంగా కార్పొరేట్లకు కట్టబెట్టే దిశగా కేంద్రం వ్యవహరిస్తోందని, బిజెపి విధానాలతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. బిజెపి తోకపట్టుకొని రాష్ట్రంలో టీడీపీ, జనసేన తానాతందానా అంటూ ప్రజల అభిలాషలను, ఆకాంక్షలను పక్కన బెట్టి అవినీతి, అక్రమాలు, దోపిడీలను కొనసాగి స్తోందన్నారు. గత వైసీపీ చేసిన తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వం రంగు మార్చి అదే బాటలో నడు స్తోందన్నారు. అవసరం లేని ప్రాజెక్టులకు నిధులు కేటాయించి, పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పట్టించు కోకపోగా లేని ప్రాజెక్టుల ను తెరమీదకు తీసు కొస్తున్నారని, అవన్నీ కమీషన్ల కోసం కక్కుర్తి పడటమే తప్ప మరోటి కాదన్నారు. ఇక విద్యుత్ శాఖలోని పలు ప్రాజెక్టులకు అవసరానికి మించి నిర్దేశించిన కంపెనీల వద్దే పరికరాలు కొనేలా, రెట్టింపు రేట్లుకు కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చే పన్నాగా నికి ఒడిగడుతున్న వైనాన్ని ఆయన వివరించారు. మాజీ సీఎం వైఎస్ జగన్ బుధవారం బంగారుపాళ్యం పర్యటన విషయంగా ఆయన మాట్లాడుతూ ఆలస్యంగానైనా మామిడి రైతుల గోడు వినేందుకు వస్తుండడం బాగానే ఉన్నా, అక్కడ మందిమార్బలంతో హంగామాలు చేయడం కన్నా రైతుల గోడు విని, ప్రభుత్వాన్ని నిలదీస్తే బాగుంటుందని సూచించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామా నాయుడు, శివారెడ్డి, జిల్లా కార్యదర్శి పి.మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచులయ్య, నగర కార్యదర్శి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

బుధవారం
9 జూలై 2025




# బూతుల నాయకులకు తగిన బుద్ధి చెప్పాలి

## టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాదూరు లతా సుబ్రహ్మణ్యం రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం** : బూతులనేవి వైసిపి పార్టీ అధికార భాషగా మారిందని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బాదూరు లతా సుబ్రహ్మణ్యం రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నాయకుడు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన నీచమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మహిళలంటే ఆ పార్టీ వారికి ఎంత చులకన భావమో గతంలో చూసామని ఇప్పటికీ వైసీపీ నాయకులు అదే తీరును కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరితో సహా, దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి విజయమ్మ, కుమార్తె షర్మిలపై సైతం హీనమైన వ్యాఖ్యలు, సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేసిన చరిత్ర ఆ పార్టీ నాయకులకు ఉందని విమర్శించారు. ప్రజలు ఛీ కొట్టి 11 సీట్లకు పరిమితం చేసినా ఆ పార్టీ నాయకులకు బుద్ధి రాలేదన్నారు. నల్లపురెడ్డి ముక్కు నేలకు రాసి మరీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళలను కించపరుస్తూ మాట్లాడుతున్న వైసీపీ నాయకులను, ఆ పార్టీని ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాజకీయాల్లోంచి శాశ్వతంగా బహిష్కరించాలి అని తెలియజేశారు.

# కార్పొరేట్ కు దీటుగా మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రి

- జర్నలిస్టుల ఆధ్వర్యంలో.. డాక్టర్లతో సమావేశం
- వైద్యం పొందుతున్న ప్రతి ఒక్కరిని సమస్యలు అడుగు తెలుసుకున్న జర్నలిస్టులు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)**: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజ కవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్నటు వంటి.. ప్రభుత్వ ఆసుపత్రి పైన కొంతమంది వ్యక్తులు బురదజల్లే ప్రయత్నాలు చేస్తే వెంటనే సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో.. హాస్పటల్ లో ఉన్న వైద్యులను సమస్యలు అడిగి తెలుసు కోవడం జరిగింది వైద్యం పొందు తున్నటువంటి ప్రతి ఒక్కరూ హాస్పటల్లో డాక్టర్స్ గాని నర్సులు గాని అందరూ చాలా బాగా చూసుకుంటున్నారని తెలియ జేశారు. అంతేకాకుండా జర్నలిస్టులు అందరూ కలిసి హాస్పటల్ మొత్తం తిరిగి చూడడం అలాగే అక్కడ చూసినట్టయితే కొంతమంది తప్పుడు ప్రచారం ఏదైతే చేస్తున్నారో ఆ విధంగా ఏ ఒక్కటి లేదు దయచేసి ప్రభుత్వ ఆసుపత్రిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని జర్నలిస్టులు అందరూ కూడా తెలియ జేశారు అనంతరం డాక్టర్లతో అక్కడ ఉన్నటువంటి సమస్యలు అడిగి తెలుసు కోవడం జరిగింది ఉదయం ఒకటే కాకుండా రాత్రివేళలా ఎలాంటి కేసులు వచ్చినా మేము చూస్తు న్నామని వాళ్లు స్పష్టం చేశారు ఈ యొక్క కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ ప్రజా తీర్పు పత్రిక యాదగిరి, సీనియర్ జర్నలిస్టు అన్వేషణ పత్రిక పద్మారావు మున్నూరు కాపు, సీనియర్ జర్నలిస్టు హైదరాబాద్ ఎస్టేట్ పత్రిక మహేష్ గౌడ్, పోలీస్ నిఘా సీనియర్ జర్నలిస్ట్ కిరణ్, మరియు మన సాక్షి గొంతుక, నేటి సాక్షి, రాయల్ పోస్ట్, జర్నలిస్టులో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ఎవరైనా సరే ఆస్పటల్ దగ్గరికి వచ్చి ఎలాంటి హడావిడి చేయాలని చూసినా వెంటనే పోలీస్ సిబ్బందికి లేదా మాకు తెలియజేయాలని డాక్టర్లకు సూచించడం జరిగింది

# లేబర్ కోడ్ తెచ్చి కార్మిక హక్కులను హరిస్తోంది

## ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి దత్తు నాయక్




**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)** : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఏఐటియుసి ఐఎన్టియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఐటీయూసీ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి పి. దేవేంద్ర గౌడ్ అధ్యక్షత వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి దత్తు నాయక్, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు శివ వారు హాజరై మాట్లాడుతూ జులై 9న జరిగే అఖిల భారత సార్వత్రిక సమ్మెను కార్మికులు, ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ తెచ్చి కార్మిక హక్కులను హరిస్తోంది. నాలుగు లేబర్ కోడ్ ల ను వెంటనే రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను పునర్దించాలని డిమాండ్ చేశారు. సార్వత్రిక సార్వత్రిక సమ్మెలో యావత్ కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక లోకానికి ఆయన పిలుపునిచ్చారు. తుక్కుగూడ మంకల్ రావిరాల ఆదిభట్ల మహేశ్వరం కందుకూరు ఈ ప్రాంతాలలో వేలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తితే చూపించు కోవడానికి హాస్పటల్ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే ఈఎస్ఐ హాస్పిటల్లో నియమించాలని డిమాండ్ చేశారు తాత్కాలికంగా తుక్కుగూడ కేంద్రం లో ఈఎస్ఐ డిస్పెన్సర్ సెంటర్ నియ మించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మహేశ్వర మండల అధ్యక్ష కార్యదర్శులు పి దేవేంద్ర గౌడ్ కొమ్మ గళ్ళ రాజు ఎం యాదగిరి శివ రమేష్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు. బి దత్తు నాయక్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి

# ప్రియుడు ఇంటిముందు ప్రియురాలు పోరాటం



**నేటి సాక్షి,మంచిర్యాల జిల్లా** : మంచిర్యాల జిల్లా చెన్నూరులో ఓ ప్రేమికురాలు తను ప్రేమించిన యువకుడి ఇంటి ముందు సౌమ్య ఆందోళనకు దిగింది.తనను నమ్మించి వాడుకున్నాడని,తనకు న్యాయం చేయాలని కోరుతూ ప్రియుడి ఇంటిముందు మౌన పోరాటం చేయడం సంచలనం సృష్టించింది.బాధితురాలి కథనం ప్రకారం..2015 నుంచి చెన్నూరుకు చెందిన మధుతో ప్రేమలో ఉన్నానని,ఆయనే మొదట తనకు ప్రపోజ్ చేశాడని యువతి తెలిపింది.పెళ్లి చేసుకుంటానని చెప్పడమే కాకుండా వారి ఇంట్లో వాళ్లకు తెలియకుండా పెళ్లి చేసుకున్నాడని అయితే మా పెళ్లికి ఆయన కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంలేదని, తమ కులం అమ్మాయినే చేసుకోమంటున్నారని చెప్పాడు. అన్నట్టుగానే 2022లో మరో యువతిని పెళ్లి చేసుకున్నాడు.అయితే పెళ్లి తర్వాత అతనికి దూరం ఉన్నానని యువతి తెలిపింది.కానీ మధు తిరిగి తనకు మెసేజ్‌లు, కాల్స్ చేస్తూ తనకు ఆమె అంటే ఇష్టం లేదని, తన వెంటపడి తిరిగి 2022లో నన్ను మరోసారి పెళ్లి చేసుకున్నాడని వాపోయింది.ఆ తర్వాత తనభార్యకు విడాకులిస్తా, నన్ను తీసుకెళ్తా అంటూ మభ్యపెడుతూ వస్తున్నాడు. గత వారం నన్ను ఇంటికి రమ్మని ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నాడు.ఇప్పుడు మొఖం చాటేస్తున్నాడని వాపోయిన సదరు యువతి తను గర్భం దాలిస్తే టాబ్లెట్లు పంపించి అబార్షన్ చేయించాడని ఆరోపించింది.ఇప్పుడు తనను ఎవరు చేసుకుంటారని ప్రశ్నిస్తున్న సదరు యువతి తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తుంది.ఈ మేరకు తన కుటుంబ సభ్యులతో కలిసి మధు ఇంటికి వచ్చిన యువతి మధు ఇంట్లో ఆందోళనకు దిగింది.స్థానికుల సమాచారం మేరకు ఇరువర్గాల కుటుంబ సభ్యులతో పోలీసులు చర్చలు జరుపుతున్నారు.

# ధర్మకార్యాలు చేయించేది సహధర్మచారిని

## బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ

**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి)**: భర్త చేత ధర్మమైన పనులు చేయించేది కాబట్టి శాస్త్రంలో భార్యను సహధర్మచారిని అన్నారని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన అష్టాదశ మహా పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం 'శ్రీ నారద మహా పురాణ ప్రవచన సప్తాహం' 5వ రోజు మంగళవారం కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో అలరించింది. సమితి శాశ్వత సభ్యులు రుద్ర సుధాకర్, కోటగిరి లక్ష్మీనారాయణ మొదట గురువందన కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రవచనంలో భాగంగా మోహిని, రుక్మాంగద మహారాజు దంపతులు ధర్మబద్ధంగా ఆదర్శ జీవనం గడిపారని మహేశ్వరశర్మ వివరించారు. సంపాదన కోసం, అవసరాల కోసం భర్తను చెడు మార్గాలకు ప్రోత్సహించకుండా భార్య ఎప్పటికప్పుడు నియంత్రించాలని డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజు, నిర్వాహకులు శక్కరి వెంకటేశ్వర్, వనపర్తి చంద్రం, చౌడారపు శ్రీనివాస్, గుండేటి భృగుమహర్షి, ఎనుగందుల శ్రీనివాస్, కట్టెకోల జనార్ధన్, పిన్నం శెట్టి రాము, రాజేంద్రప్రసాద్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రిని కలిసిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 8** : హైదరాబాద్ లో మంగళవారం మాజీ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ ను మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కలిశారు. హైదరాబాద్ లోని నంది నగర్ లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలను మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.

# సమ్మెను విజయవంతం చేద్దాం




**నేటిసాక్షి,నారాయణపేట, జూలై 8** :ఈనెల జులై 9న జరుగు దేశవ్యాప్త ఉద్యోగ కార్మిక కర్షక సమ్మెను విజయవంతం చేద్దామని సిఐటియు జిల్లా నాయకులు డి కృష్ణయ్య పిలుపునిచ్చారు మంగళవారం రోజు నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి పంచాయతీ కార్యదర్శి చాణిక్యరెడ్డి కి సమ్మె నోటీసు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే 4 కార్మిక కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కోరారు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న గ్రామ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల కోసం జరిగే జూలై 9 సమ్మెను విజయవంతం చేసేందుకు కార్మిక వర్గం అంత మండల కేంద్రాలకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమయం నోటీసును అందజేసిన వారిలో గ్రామ పంచాయితీ నాయకులు కిస్తప్ప సాయిలు,నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# భద్రత చెక్ లను అందజేసిన సిపి



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు)** : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ పలు కారణాలతో గత సంవత్సరం మరణించిన, ఎస్. ఐ నర్సింహా రావు కుటుంబానికి 15 లక్షల 92 వేల,134రూపాయలు, మరో హెడ్ కానిస్టేబుల్ శ్రీరామ్ రాజు కుటుంబానికి 15 లక్షల 22 వేల 983 రూపాయలు భద్రత విభాగం మంజూరు చేసిన చెక్కులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా చెక్కును మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబ స్థితి గతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం ఎ. ఓ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

# బడంగ్ పేట్ లో బిజెపి నాయకుల ధర్నా

- బడంగ్‌పేట్‌లో భూ కబ్జాల వెనుక అధికారుల మౌనం
- కమిషనర్ కమిషన్లకు తలవంచిన నిర్వాకంపై బీజేపీ ఆందోళన



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పార్కుల స్థలాలు, పబ్లిక్ ప్రాపర్టీలు క్రమంగా భూ మాఫియా చేతుల్లోకి వెళ్తున్నాయి. ప్రజల కోసం కేటాయించిన ఈ స్థలాలు కబ్జా అవుతున్నా, అధికార యంత్రాంగం చేతు లెత్తేసినట్టుగా వ్యవహరిస్తోంది భారతీయ జనతా పార్టీ తరఫున కలెక్టర్ కార్యాలయం, సీడీఎంఏ కార్యాలయం, మున్సిపల్ కార్యాల యానికి అనేకసార్లు ఫిర్యాదులు చేసినా ం స్పందన శూన్యం. ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్ కమీషన్ల కోసం అక్రమాలను ప్రోత్సహిస్తూ, కబ్జాదారుల పక్షాన వ్యవహ రిస్తుండటం తీవ్రంగా ఖండించదగిన విషయం. ఇప్పటివరకు ఒక్క విచారణ కూడా ప్రారంభించకుండా, చర్యలతో కబ్జాలను పెంపొందించే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఈరోజు నిరసన కార్యక్రమం చేపట్టింది. అధికారుల నిర్వాకాన్ని తీవ్రంగా ఖండించిన బీజేపీ నాయకులు, భవిష్యత్తు లో ఇటువంటి అక్రమాలను సహించబోమని, ప్రజల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. "కబ్జాదారులకు కమిషన్లు తీసుకుని అండగా నిలుస్తున్న అధికారుల్ని కూడా బీజేపీ ప్రశ్నించక తప్పదు. ప్రజాసంపత్తి పరిరక్షణకు ఇది ఒక శంఖనాదం" బీజేపీ హెచ్చరిక. ఈ కార్యక్రమం లో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగుడం రామకృష్ణారెడ్డి రాముడి వీర కర్ణ రెడ్డి మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి దడిగా శంకర్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తర మల్లేష్ యాదవ్ నవార శ్రీనివాస్ రెడ్డి జక్కిడి మధుసూదన్ రెడ్డి మంగపతి నాయక్ కొంతం ప్రకాష్ రెడ్డి తీగల సురేందర్ రెడ్డి లాల సందీప్ కుంటి భాస్కర్ బంగారు రాజ్ కుమార్ హేమంత్ రెడ్డి అగ్రిసెట్టి సైదులు బిట్టు శశి రెడ్డి కొంత మురళీధర్ రెడ్డి ప్రవీణ్ గౌడ్ లక్ష్మీనారాయణ నగేష్ రాష్ట్ర జిల్లా కార్పొరేషన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రద్దు చేసిన బస్ ను యదావిధిగా నడిపించాలి

మంత్రి కి వినతి పత్రం అందజేత



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** కరీంనగర్ నుండి గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, జంగపల్లి , హనుమాజి పల్లి మైలారం ,గన్నేరువరం వరకు ఆర్టీసీ బస్సు యదావిధిగా నడిపించాలని, మరియు గుండ్లపల్లి నుండి గన్నేరువరం పోత్తూరు వరకు డబుల్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంగళవారం కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా డబుల్ రోడ్డు పనులు పూర్తి గాక ప్రజలు, వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారని వినతి పత్రం లో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సొల్లు అజయ్ వర్మ గుంటుక శంకర్, పుల్లెల రాము, సామ రాజిరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మయ్య పల్లి సర్పంచ్ చొక్కా గోవిందయ్య నియామకం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ గ్రామీణ ప్రాంతంలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ... తనదైన శైలిలో ప్రజలు మండలము పొందిన... బొమ్మయ్యపల్లి సర్పంచ్ గోవిందయ్య చేసిన సేవలు గుర్తిస్తూ వైఎస్ఆర్సిపి జిల్లా పంచాయతీ రాజ్ కార్యదర్శిగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నేడు బొమ్మయ్యపల్లి సర్పంచ్ చొక్కా గోవిందయ్యను చిత్తూరు ఉమ్మడి జిల్లా వైఎస్ఆర్సిపి పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ పదవి రావడానికి కృషిచేసిన నా ఆరాధ్య దైవం, మా పెద్దాయన ,మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామికి, నా సహోదరి వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మీకి కృతజ్ఞతలు. మీరు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైఎస్ఆర్సిపి పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి బలంగా తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు.

# అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** గ్రేటర్ 66 వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులు సిసి రోడ్లు డ్రైనేజీలు అభివృద్ధికి నిధులు విడుదల చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకి ధన్యవాదాలు తెలియ జేసిన 66 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనిపర్తి కిరణ్, ఎల్ఐసి వెంకన్న, వీసం సురేందర్ రెడ్డి, జన్ను రవీందర్, బస్కురి శ్రీనివాస్, పుల్ల రవీందర్, ఆరెల్లి వెంకటస్వామి, తాళ్ళ మధు, గొర్రె కిరణ్, పోతరాజు ప్రభాకర్, కోడెల మురళి, పెద్దమ్మ నరసింహ రాములు, శీలం రమేష్, గారిగే రాజు, పెద్దమ్మ సురేష్, మూల తిరుపతి, బిగుళ్ల సురేష్, సతీష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోహింగ్యాలపై చర్యలు తీసుకోవాలి

కేంద్రమంత్రికి వినతి పత్రం అందజేసిన అందెల శ్రీరాములు

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ లో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలపై గత కొన్ని నెలలుగా పోరాటం చేస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ఈరోజు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కరీంనగర్ లోని వారి కార్యాలయంలో కలిసి రోహింగ్యాలు అక్రమంగా పొందుతున్నటువంటి ప్రభుత్వ గుర్తింపు కార్డులు, వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్ లు, సిమ్ కార్డుల వివరాలను సాక్షాదారాలతో బండి సంజయ్ కి అందించి వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. అందుకుగాను బండి సంజయ్ సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం చర్చించి వీలైనంత త్వరగా చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ



మాజీ బిజెపి అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, జిల్లా దిశా కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్న

# జాగృతి లేడీస్ హాస్టల్ లో సఖి అవగాహన కార్యక్రమము




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హనుమకొండ యూనివర్సిటీ (జాగృతి లేడీస్) హాస్టల్ లో మహిళ శిశు సంక్షేమ శాఖ మరియు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది సఖి యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను తెలియజేయుటకు సఖి లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, కేస్ వర్కర్ అనూష, పాల్గొని సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను వివరించడం జరిగింది. ఐదు రకాల సేవలను తెలుపుతూ కౌన్సిలింగ్, వైద్య, పోలీస్, తాత్కాలిక వసతి న్యాయ సహాయం ఐదు రకాల సేవల గురించి తెలుపుతూ చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన ఉండాలని చెప్పడం జరిగింది. సఖి సెంటర్ ముఖ్య ఉద్దేశాలు తెలుపుతూ గృహ హింస లైంగిక వేధింపులు పనిచేసే చోట వేధింపులు అత్యాచారాలు ఇలాంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని చెప్పడం జరిగింది సఖి సెంటర్ సిబ్బంది 24 గంటలు పని చేస్తామని సమస్య ఉన్నప్పుడు 181 మహిళ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అదేవిధంగ 08702452112, 7382983088 అనే నెంబర్ లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అందించ బడుతుంది అని చెప్పడం జరిగింది ఈ సదస్సులో విద్యార్థులు మరియు ఆల్ స్టాఫ్ పాల్గొన్నడం జరిగింది.

# ఆసుపత్రి పనులను వేగవంతం చేయాలి

- నాణ్యతను పాటించాలి
- మంత్రి వాకిటి శ్రీహరి

**నేటిసాక్షి,నారాయణపేట,జులై 8 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సుమారు 50 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్నటువంటి 150 పడకల ఆసుపత్రి పనులను పర్యవేక్షించిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు మరియు యువజన శాఖ మంత్రి గౌ'' శ్రీ డా'' వాకిటి శ్రీహరి, మక్తల్ నియోజవర్గ అభివృద్ధి ధ్యేయంగా అందులో భాగంగా నూతనంగా నిర్మిస్తున్నటువంటి 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను పర్యవేక్షించి అనంతరం పనుల్లో నాణ్యతను పాటించాలని పనులు వేగవంతం చేయాలని సంబంధిత కాంట్రాక్ట్ సంస్థ యజమానులకు మరియు సంబంధిత అధికారులను ఆదేశించిన గౌరవ మంత్రివర్యులు ఇట్టి కార్యక్రమం లో గౌరవ మంత్రి వర్యుల తో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రవికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట సురేష్ గుప్తా, క్రిష్ణ మూర్తి, వాకిటి శ్యామ్ ,మీస్కిన్ నాగరాజు, నూరోద్దీన్ ,కావలి ఆంజనేయులు ,గాయత్రి అనిల్ , హాసమోద్దీన్,



వేణు గౌడ్, వాకిటి భాస్కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
9 జూలై 2025


# వైయస్ జయంతి వేడుకలను నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే

## వైయస్ రాజశేఖరరెడ్డి గారి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారి 76వ జయంతి సందర్భంగా రామాపురం లో వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన లక్కిరెడ్డి పల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు. ఈ సందర్భంగా గడికోట మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి అందించిన గొప్ప ప్రజానాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారని కొనియాడారు..సుదీర్ఘ పాదయాత్ర లో పేదవాడి గుండె చప్పుడు పసిగట్టిన దార్శనికుడు వైయస్ఆర్ అని అన్నారు.. వ్యవసాయాన్ని పండుగ చేసే ఉచిత విద్యుత్, బంజర నేలను సస్యశ్యామలం చేసే జలయజ్ఞం, పేదలను విద్యావంతులు చేసే ఫీజు రీయింబర్స్మెంట్, పేదల వైద్యానికి భరోసా నిచ్చే ఆరోగ్యశ్రీ, ఆపత్కాలం లో ఆదుకొనే 108 వంటి పథకాల తో ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించారని, ఆయన పథకాలు దేశానికే మార్గ దర్శకాలు అయ్యాయన్నారు.. వైయస్ఆర్ గారి పాలనను ఆదర్శంగా తీసుకొని ఆయన తనయుడు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి వాటిని కొనసాగిం చారన్నారు..రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం పాలన గాడితప్పిందని, ఎన్నికలల్లో ఇచ్చిన హామీలు అమలు చేయ కుండా కుంటి సాకులు చెపుతున్నారని మోహన్ రెడ్డి గారు ద్వజమెత్తారు. అందరూ సమిష్టిగా కష్టపడి 2029 లో రాయచోటి లో పార్టీ జెండా ఎగురవేసి మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుం దమని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బయ రెడ్డి మాజీ రేస్కో చైర్మన్ సరిపిరాళ్ల క్రిష్ణ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు గడికోట ప్రభాకర్ రెడ్డి, జడ్పీటీసీ మాసాన వెంకట రమణ మాజీ సింగల్ వింటూ అధ్యక్షుడు అయోధ్య పురం పెద్ద రెడ్డి నల్లగుట్ట పల్లె సర్పంచ్ అయోధ్యాపురం భూషణ్ రెడ్డి, రచపల్లె సర్పంచ్ వెంకట రెడ్డి, చిట్లురు సర్పంచ్ బుమరపు రామానుజులు , స్టేట్ పంచాయతీ రాజ్ వింగ్ జాయింట్ సెక్రటరీ గాలివీటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, నల్లగుట్ట పల్లె ఎంపిటిసి సురం సుబ్బా రెడ్డి వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు గడికోట రామసుబ్బ రెడ్డి మల్ రెడ్డి శ్రీధర్ రెడ్డి గాలివీడు ప్రవీణ్ కుమార్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సగినాల శివశంకర్ నేరుసు పల్లె నాగేంద్ర రెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రైవేటు పాఠశాలలపై చర్యలకు ఎందుకు నిర్లక్ష్యం?

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ యు-వజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ, మిర్యాలగూడ లో ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలలో. అధిక ఫీజులు, పుస్తకాలు, యూనిఫా, డైరీ ల పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న కూడా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరు కట్టినట్టుగా వ్యవహరించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని, కాబట్టి గవర్నింగ్ బాడీ లేకుండా ఫీజులు పెంచే అధికారం ఈ ప్రైవేటు పాఠశాలలకు లేదు, అయినప్పటికీ ఇష్టాను సారంగా ఫీజులు పెంచేసి విద్యార్థుల నుండి అత్యధికంగా ఫీజులు వసూలు చేస్తున్నా కూడా అధికారులు ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు పట్టించు కోవడంలేదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా పేద విద్యార్థుల పక్షాన ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు స్పందించి, అత్యధిక ఫీజు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో రమేష్, శేఖర్, సతీష్, అజయ్, రవి, వెంకట్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడమే టీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం

- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు
- మహేశ్వరం నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక
- నూతన కమిటీ అధ్యక్షుడిగా తడక నర్సింహా



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన కమిటీ అధ్యక్షుడిగా తడక నర్సింహా అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం న్యాయ పోరాటం చేస్తుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు అన్నారు. మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలోని రఘుపతి కాంప్లెక్స్ లో టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం నూతన కమిటీని ఎన్నుకున్నారు. టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం నూతన కమిటీ టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడిగా తడక నర్సింహ, కార్యదర్శిగా కోర్వి సురేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా రాందాస్, మిద్దింటి ప్రభాకర్, మీసాల శ్రీనివాస్ రావు, సహాయ కార్యదర్శులుగా పార్లకుర్ల వెంకటేష్, మారమోనీ ప్రశాంత్, కోశాధికారిగా రాజు, ప్రచార కార్యదర్శిగా రాజేశ్వరిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ రిపోర్టర్లు గణేష్ ,సురేష్, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు శ్రీరాములు,శేఖర్, ఆంజనేయులు,చండీశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు తడక నర్సింహా మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

# జెల్‌పల్లి లోపద్మశ్రీ అవార్డు గ్రహీత జన్మదిన వేడుకలు



## జల్ పల్లి గ్రామంలో అన్నగారిన వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన. మరియు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ. జల్ పల్లి గ్రామంలో అన్నగారి వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ 31 సంవత్సరాలుగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించి ఏ బి సి డి వర్గీకరణ సాధించిన మాదిగ జాతి ముద్దుబిడ్డ అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ అన్న కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మరియు గ్రామ కమిటీ నాయకులు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులకు మరియు పారిశుద్ధ కార్మికులకు గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా సన్మాన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యంజాల కృష్ణవేణి. వై నరసింహ మాదిగ. వై సుదర్శన్. వై మహేందర్. వై జంగయ్య. జి రవీందర్. వై రామారావు. వై మహేందర్. మాజీ వార్డ్ నెంబర్ యాదగిరి. వై నరసింహ. పత్రిక విలేకరి వై యాదగిరి. మాజీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆర్ దానయ్య మాదిగ. ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు వై దేవేందర్. ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ వై శివకుమార్. వై జీవన్. గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ కట్టెల రాములు. మాజీ సర్పంచ్ మాజీ కో ఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి. కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జాంగిర్. మాజీ వార్డ్ నెంబర్ దూడల సుధాకర్ గౌడ్. మాజీ మాజీ కౌన్సిలర్లు బి యాదగిరి. కే లక్ష్మీనారాయణ. పల్లపు శంకర్. షేక్ అఫ్జల్. దూల కృష్ణ గౌడ్. బిజెపి నాయకులు గొరిగే మల్లేష్. శాంత కుమార్. డి బాల్ రాజ్ గౌడ్. రంగారెడ్డి జిల్లా.కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవికుమార్. మాజీ వార్డ్ నెంబర్ నాగభూషణం. మరియు మున్సిపల్ సూపర్వైజర్ బి కుమార్. సానిటైజర్ ఆఫీసర్ శ్రీనివాస్. బాలమణి.ఆర్ బాలయ్య వై మహేందర్. బాలయ్య. శ్రీశైలం మరియు గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గర్భిణుల ఆరోగ్యంపై ఆరా తీసిన పేట జిల్లా కలెక్టర్



**నేటిసాక్షి,నారాయణపేట, జులై 8 :** నారాయణపేట మండలం అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో మంగళ వారం జరిగిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి వెళ్లిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆస్పత్రిలో వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణీల ను ఆప్యాయంగా పలకరించి ఆరోగ్యం ఎలా ఉందని వారిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణిలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని, వైద్యుల సలహాలు, సూచనలు తప్పక పాటించాలని ఆమె వారికి సూచించారు. ఆస్పత్రిలో అప్పుడే పుట్టిన ఓ శిశువు ను చూసిన కలెక్టర్ ఆ శిశువు తండ్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఆస్పత్రిలో తాగునీటి సమస్య ఏర్పడిందని ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆమె మిషన్ భగీరథ ఈ ఈ తో ఫోన్ లో మాట్లాడి మిషన్ భగీరథ ప్రత్యేక పైప్ లైన్ ను ఆస్పత్రికి ఇవ్వాలని ఆదేశించారు. అలాగే ఆస్పత్రి ఆవరణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను కూడా ఏర్పాటు చేసే విధంగా చూడాలని డీ అర్ డీ ఏ అధికారులను ఆదేశిస్తామని కొందరు రోగుల బంధువులు అడిగిన ప్రశ్నకు కలెక్టర్ బదులిచ్చారు.

# స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**నేటి సాక్షి ప్రతినిధి (పిట్టలవానిపాలెం)జూలై 08 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రివర్యులు అభివృద్ధి ప్రదాత స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి ని పురస్కరించుకుని బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండల కేంద్రం లోని వైయస్సార్ ఐలాండ్ సెంటర్ నందు ఆ మహనీయుని కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి , టపాసులు పేల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన నాయకుడు , ప్రజాసేవకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమాలలో గోవతోటి విజయ్, దేగల రవి రెడ్డి, చేబ్రోలు రవికుమార్,అలవల అశోక్ రెడ్డి,బాల శివకృష్ణారెడ్డి, పులుగు సుబ్బారెడ్డి, దోమ శ్రీనివాసు రెడ్డి, పులుగు గోపిరెడ్డి,కుంచల కిరణ్ కుమార్ రెడ్డి,దేగల దుర్గా రెడ్డి, దొంతిబోయిన వెంకటరెడ్డి, పులి దినేష్ రెడ్డి, దొంతుబోయిన గోపిరెడ్డి, అలవల మూర్తి రెడ్డి మరియు గాదె యువసేన గాదె అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# క్రీడా పోటీలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డిఎస్పీ రాజశేఖర్ రాజు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని హౌసింగ్ బోర్డు నందు గల క్లియో స్పోర్ట్స్ గ్రౌండ్ నందు మిర్యాలగూడ ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలను స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మరియు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మరియు డిఎస్పీ రాజశేఖర్ రాజు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, ఫోటోగ్రాఫర్స్ యొక్క ఐక్యతకు బలం చేకూరే విధంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న యూనియన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ యూనియన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
16
బుధవారం
9 జూలై 2025

# రోడ్డు కోసం నిరసన చేసిన వారిపై కేసులు ఎత్తివేయాలి

- గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు రోడ్డు పూర్తి చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి



**నేటి సాక్షి, గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సోమవారం రోజున గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు నిర్మాణం చేసే డబుల్ రోడ్డు కాంట్రాక్టర్ కు నిధులు వెంటనే సమకూర్చి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ బట్టి విక్రమార్కను కాంగ్రెస్ శ్రేణులతో కలిసి విన్నవించావని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మంగళవారం రోజున కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన విమర్శలను ఖండించారు. గత బిఆర్ఎస్ పాలనలో పదేళ్లు పబ్బం గడిపారని డబల్ రోడ్డు నిర్మాణం కోసం ఎన్నడు కృషి చేయలేదని పైగా రోడ్డు కోసం నిరసన చేసిన వారిపై కేసులు బనా యించారని తెలిపారు త్వరలోనే గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వమే దాన్ని పూర్తి చేస్తుందని రోడ్డు పూర్తయ్యాక బీఆర్ఎస్ నాయకులకు కూడా ఆహ్వానం పంపుతామని తెలిపారు. అనంతరం అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, మాట్లాడుతూ డబుల్ రోడ్డు విషయంపై మాట్లాడే అర్హత రసమయి బాలకిషన్ కు లేదని, డబుల్ రోడ్డు కోసం మహాధర్నా నిర్వహించిన సమయంలో నిరసన తెలిపిన వారిపై కేసులు పెట్టి నేటికీ కోర్టుల చుట్టూ రసమయి బాలకిషన్ తిప్పించుకుంటున్నాడని ఆ విషయం మర్చిపోయావా అని విమర్శించారు. ఇప్పటికైనా డబుల్ రోడ్డు కోసం నిరసన చేసిన వారిపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ జెడ్పిటిసి జువ్వాడి మన్మోహన్ రావు, మాట్లాడుతూ రసమయి బాలకిషన్ అసలు డబుల్ రోడ్డు విషయంలో ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని, డబుల్ రోడ్డు కోసం చాలా రోజులు కాలయాపన జరిగిందని, రసమయి బాలకిషన్ చేసింది ఏమీ లేదని తెలిపారు. అనంతరం అల్వాల కోటి, మాట్లాడుతూ రసమయి బాలకిషన్ స్థానిక ఎన్నికలు వస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం వర్షాకాలం వస్తున్న తరుణంలో కప్పలు అరగడం వలె ఉందని ఎద్దేవా చేశారు. కమిషన్లు తీసుకొని రోడ్డును పట్టించుకోకుండా పేద వాళ్లకు అన్యాయం కూడా చేశాడని విమర్శించారు. దళిత బంధు కూడా ఎంతోమందికి అన్యాయం జరిగిందని తెలిపారు. అనంతరం కొమ్మెర రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో కాంట్రాక్టర్లకు నిధులు చెల్లించకుండా పెండింగ్లో పెట్టారని గ్రామపంచాయతీలకు అభివృద్ధి పనులకు బిల్లులు ఆపారని తెలిపారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి గ్రామపంచాయతీ పనులకు బిల్లులు చెల్లించుతున్నారని తెలిపారు. కానీ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాత్రం తమ పార్టీ అస్తిత్వం కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శలకు గురి చేస్తున్నారని తెలిపారు. అనంతరం చిట్కురి అనంతరెడ్డి, మాట్లాడుతూ గత టిఆర్ఎస్ పాలనలో రసమయి బాలకిషన్ డబుల్ రోడ్డు కోసం నిధులు కేటాయించినట్లుగా చేసి కమిషన్లు తీసుకొని కాంట్రాక్టులకు కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు చెల్లించకుండా ఎక్కడి పనులు అక్కడే ఆపేశారని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు నిధులు చెల్లించాలని మంత్రి బట్టి విక్రమార్కకు విన్నపం చేసి డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం బొడ్డు సునీల్, మాట్లాడుతూ రసమయి బాలకిషన్ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం ఇకనైనా ఆపాలని డబుల్ రోడ్డు కోసం చిత్తశుద్ధి లేకుండా గత పది సంవత్సరాల కాలం గడిపాడని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించి డబుల్ రోడ్డు పనులు చేస్తూ ఉంటే టిఆర్ఎస్ ప్రభుత్వం తాము లేనిపోని విమర్శలు చేయడం తగదని తెలిపారు. అనంతరం మాతంగి అనిల్, మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ డబుల్ రోడ్డు కాంట్రాక్టర్ కు ఆపిన సుమారు 50 కోట్ల పెండింగ్ బిల్లులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తెచ్చుకోవడం కోసం మంత్రి బట్టి విక్రమార్కను కలిసి విన్నవించడం జరిగిందని, గతంలో ఇదే డబుల్ రోడ్డు కోసం నిరసన చేపట్టిన వారిపై కేసులు బనాయించి కోర్టుల చుట్టూ తిప్పించుకుంటున్నావని, ఎక్కడ ఎవరి వద్ద ఎన్ని కమిషన్లు తీసుకున్నావో మాకు పూర్తిగా తెలుసునని ఖబర్దార్ రసమయని కవంపల్లి నీ విమర్శిస్తే కోరుకునేది లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆలువాల కోటి, అనంతరెడ్డి, జువ్వడి మన్మోహన్ రావు, జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి, బద్దం సంపత్ రెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, బుర్ర మల్లేశం గౌడ్, సంగు వేణు, దుడ్డు మల్లేశం, డాక్టర్ నరసయ్య,దొగ్గలి ప్రదీప్, కళ్లెం మల్లారెడ్డి, సతీష్ రెడ్డి,కాంగ్రెస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జనం మెచ్చిన నేత డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి




**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి సందర్బంగా ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు రాయచోటి నియోజకవర్గం అన్నమయ్య జిల్లా రామాపురం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి సందర్బంగా ఘన నివాళు లు అర్పిచచారు. వైస్సార్ తో మాజీ ఎమ్మెల్యేకున్న అనుభవాలు వేడుకల్లో రామాపురం మండల నల్లగుట్ట పల్లి గ్రామ సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి మాజీ సింగల్ వింటూ అధ్యక్షుడు అయోధ్య పురం పెద్దిరెడ్డి రాచపల్లి గ్రామం సర్పంచ్ వెంకట్ రెడ్డి గ్రామపంచాయతీ రాజు అధ్యక్షుడు గాలివీడు ప్రవీణ్ కుమార్ రెడ్డి వైసిపి నాయకుడు అమర రామచంద్ర జగదీష్ బీసీ కాలనీ సుబ్బారెడ్డి చంద్ర అశోక్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు హాజరైనారు.

# వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన శ్రీ సుగవాసి బాలసుబ్రమణ్యం



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** పేదల పెన్నిధి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76 జయంతి సందర్భంగా ఇడుపులపాయకు విచ్చేసినటువంటి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నీ ఆయన సతీమణి వైయస్ భారతమ్మను పులివెందులలోని వారి స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జడ్పీ చైర్మన్ శ్రీ సుగవాసి బాలసుబ్రమణ్యం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యను పాల్గొనడం జరిగింది

# వైయస్ జయంతి సందర్భంగా రోగుల కు పండ్లు పంపిణీ

**పంపిణీ చేసిన వైసీపీ నేత హర్షిత రెడ్డి**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 76 వ జయంతి వై.యస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా చంద్రగిరి లో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో రోగులకు బ్రెడ్ ,పండ్లు వైసీపీ నాయకులు చెవిరెడ్డి హర్షిత రెడ్డి,నిరంజన్ రెడ్డి లు పంచి పెట్టారు అనంతరం వారు మాట్లాడుతూ మహా నేత రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన 108 సేవలు ఎందరు ప్రాణాలు కాపాడిన పరిస్థితి ఎన్నో గొప్ప పథకాలను ప్రవేశపెట్టిన ఘనత రాజశేఖర్ రెడ్డి కి సొంతం అని తెలిపారు.

# బుగ్గారం నూతన ఎస్సై గా సతీష్




**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** బుగ్గారం మండల ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని ఎస్సై సతీష్ సూచించారు. బుగ్గా రం మండల నూతన ఎస్సై గా సతీష్ మంగళవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ మండల ప్రజలు శాంతియుతంగా ఉండాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎవరు చేసిన సహించేది లేదని హెచ్చరించారు. మండల వ్యాప్తంగా అనుమానంగా ఎవరు కనిపించిన అదే విధంగా నేరాల గురించి తెలిసిన తమకి సమాచారం అందించాలని సూచించారు బాధ్యతలు తీసుకున్న ఎస్సై నీ పోలీస్ సిబ్బంది అభినందించారు.

# భారత కమ్యూనిస్టు విప్లవ కారుల సమైక్యతా కేంద్రం

**2025 జూలై 9వ తేదీన కార్మిక వర్గం చేస్తున్న అఖిల భారత సార్వత్రిక సమ్మెను బలపరచండి!**

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వివిధ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన అఖిల భారత సార్వత్రిక సమ్మె పిలుపును (2025 జూలై 9) యుసిసి ఆర్ ఐ (యం-ఎల్) బలపరుస్తున్నది. కార్మికుల సార్వత్రిక సమ్మెను బలపరచ వలసిందిగా అన్నివర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అన్ని కార్మిక వ్యతిరేక స్వభావం కలవి కనుక రద్దు చేయాలని ఈ యూనియన్ల్ కోరుతున్నాయి. కార్మకులు సంఘాలు పెట్టుకొనేవాళ్ళు నమిష్టిగా బేరమాడే హక్కు జాతీయ స్థాయిలో కనీస వేతనాలు, పెన్షన్లు, ఉ ద్యోగాల కల్పన గురించి డిమాండ్లు కూడా ప్రభుత్వం ముందు వుంచారు. ప్రభుత్వరంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అమ్మివేసే ప్రైవేర్గీకరణ విధానాలను ఆపాలని వారు కోరారు. గ్రామీణ పేదలకు ఉపాధిహామీ పథకం కింద పని కల్పించే రోజులను పెంచాలని, రైతాంగానికి కనీస మద్దతు ధరలను పెంచాలని కార్మికులకు ప్రజాస్వామిక హక్కులు ఉండాలని కోరారు. ఉపా చట్టాన్ని ఇతర నిర్బంధ చట్టాలను వ్యతిరేకించారు. ఈ డిమాండ్లు ప్రజాస్వామికమైనవి, న్యాయమైనవి కనుక మేము వాటిని బలపరుస్తున్నాము.మన దేశంలో ప్రజలు సాగించే పోరాటంలో అగ్రగామిపాత్రను నిర్వహించ చారిత్రాత్మకమైన బాధ్యత కార్మికవర్గంపై ఉన్నది. ఈ దృష్టితో చూసినప్పుడు- మన దేశ ప్రజలు, మన దేశము ఎదుర్కొంటున్న ఈ క్రింది మౌలిక సమస్యల పరిష్కారం కొరకు పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉన్నధి. మోదీ ప్రభుత్వం అమెరికా అనుకూల సామ్రాజ్యవాద అనుకూల విదేశాంగ విధానాన్ని అనుసరిస్తున్నది సామ్రాజ్యవాద ప్రభావాలనుండి, ప్రత్యేకించి అమెరికా అగ్రరాజ్య ప్రభావంనుండి బయటపడి, స్వతంత్రమైన విదేశాంగ విధానాన్ని అనుసరించాలని కార్మికవర్గం డిమాండు చేయాలి. ఇటువంటి విధానం మాత్రమే మనదేశం యొక్క నిజమైన జాతీయ ప్రయోజనాలను పరి రక్షించగలదు. మోదీ ప్రభుత్వం ఇరుగు పొరుగు దేశాలపట్ల జాతీయ దురహంకారం తో ఆధిపత్య వాదంతో కూడిన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తున్నది. ఇటీవల పాకిస్తానుకు వ్యతిరేకంగా సాగించిన దురహంకార పూరిత మిలటరీరులు మౌలికంగా ఈ విధానం ఫలితమే పహల్గాంలో అమాయక ప్రజలపై జరిగిన టెర్రరిస్టు చర్యలను ఒక సాకుగా చూపెట్టి ఈ ఎజెండాను అమలు జరిపారు. ఫలితంగా మన దేశంపైనా పొరుగు దేశాలపైనా ఏ క్షణమైనా వినాశ కరమైన యుద్ధం చెలరేగే వాతావరణం అలుముకున్నది. ఈ విధంగా జాతీయోన్మాదం, ఆధిపత్య వాదంతో యుద్ధానికి కాలు దువ్వుతున్న మోదీ ప్రభుత్వ విధానాలని, కార్మికవర్గం వ్యతిరేకించాలి. ఈ ప్రాంతంలో దురాక్రమణ పూరిత యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ శాంతి పరిరక్షణకోసం సాగవలసిన పోరాటానికి కార్మిక వర్గం అగ్రభాగాన నిలబడాలి.ప్రజలపై హింసాకాండను జరిపే టెర్రరిజాన్ని నిరోధించడానికి తగిన చర్యలు తీసుకోవాలనీ దానికి తగిన చర్యలు తీసుకోవాలనీ, దానికి బాధ్యులైన వారిని కనిపెట్టి తగిన విధంగా శిక్షించాలనీ ఇలాంటి హేయమైన దాడులనుండి ప్రజలకు రక్షణను, భద్రతను కల్పించాలని కార్మికవర్గం ప్రభుత్వాన్ని డిమాండు చేయాలి. 143 కోట్ల భారత జనాభాలో 90 కోట్లమంది గ్రామీణ ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. వారిలో గణనీయమైన భాగం భూస్వామ్య విధానం అణచివేత క్రింద నలిగి పోతున్న గ్రామీణ పేదలే. వారు భూమికోసం తహతహలాడుతున్నారు. అదే వారి మౌలికమైన డిమాండు భూస్వామ్య విధానాన్ని రద్దుచేసి కష్ట జీవులైన గ్రామీణ పేదలకు పంచినప్పుడే ఈ సమస్య పరిష్కారం సాధ్యం గ్రామీణ పెదల ఈ మౌలిక డిమాండును దానికోసం వారు జరుపుతున్న పోరాటాలను కార్మికవర్గం బలపరచాలి. మన దేశ ప్రజలు అత్యంత నిరంకుశ పాలనను ఎదుర్కొంటున్నారు. ఇది అప్రకటిత అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) తప్ప మరొకటి కాదు అనేక నిర్బంధ చట్టాలను, సంస్థలను ప్రయోగించి ప్రజాస్వామిక శక్తులను నిర్బంధించటం, చివరికి పాలక పార్టీని వ్యతిరేకిస్తున్న రాజకీయ ప్రత్యర్థులను కూడా అరెస్టు చేయటం, దీర్ఘకాలం బంధించటం సర్వ సామాన్య మైపోయింది. చట్ట విరుద్ధమైన చిత్రహింసలు, బూటకపు ఎన్ కౌంటర్లు నిత్యకృత్యమైనాయి. జమ్మూ-కాశ్మీరులో, ఈశాన్య రాష్ట్రాలలో ప్రజలు స్వయం ప్రతిపత్తి (అటానమీ) నుండి మొదలుకొని స్వయం నిర్ణయ హక్కు వరికూ వివిధ డిమాండ్ల సాధన కొరకు పోరాడుతున్నారు. వారిని అణచి వేయటానికి లక్షలసంఖ్యలో సైన్యాలను అర్థసైనిక బలగాలను ప్రయోగిస్తున్నారు. దేశంలోని వివిధ జాతులకు ఉండవలసిన రాజకీయ ఆర్థిక, భాషా, సాంస్కృతిక హక్కులు లేకుండా చేస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో భూమి, భుక్తి ఉపాధి కోసం పోరాడుతున్న గిరిజనుల పోరాటాలను అణచి వేయటానికి సాయుధ బలగాలను ఉపయోగిస్తున్నారు. ఈ పరిస్థితులను



చూసినప్పుడు దేశమంతటా ప్రజలకు నిజమైన ప్రజాస్వామ్యం కావాలని డిమాండు చేయటం నేటి తక్షణ అవసరం. ఒక్క మాటలో చెప్పాలంటే- దేశంలో భూమి, ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం కోసం సాగుతున్న ఈ పోరాటాలను నడపటంలో కార్మికవర్గం అగ్రభాగాన నిలబడాలి. జాతీయ దురహంకారాన్ని ఆధిపత్య వాదాన్ని, యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ పొరుగు దేశాలతో శాంతి, స్నేహం, సహకారాలను సాధించటం కోసం సాగే పోరాటం ఇందులో భాగం కావాలి. ఈ మహత్తర కార్యక్రమానికి కార్మిక వర్గం ముందుకు వస్తుందని మేము విశ్వసిస్తున్నాము. మనదేశ కార్మికవర్గం ముందున్న ఈ చరిత్రాత్మకమైన కర్తవ్య నిర్వహణలో జూలై 9న సార్వత్రిక సమ్మె ఒక మైలు రాయిగా ఉండాలని కోరుకుంటు న్నాము. 2025 జూలై 9వ తేదీన జరిగే అఖిల భారత సార్వత్రిక సమ్మెను బలపరచవలసిందిగా అన్ని వర్గాల ప్రజలకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాము. ఇల్లందుల శోభన్ బాబు వరంగల్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు యుసిసి ఆర్ ఐ (యం-ఎల్)

# బదిలీలతో కూడిన ప్రమోషన్లు ఇవ్వాలి

**నేటి సాక్షి (కరీంనగర్) :** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ హుజురాబాద్ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిలేని కరుణాకర్ రెడ్డి మర్రి జైపాల్ రెడ్డి గార్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీలతో కూడిన ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు 18 సబ్జెక్టుల వరకు బోధించాల్సి వస్తుందని విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గతంలో మాట ఇచ్చిన విధంగా ప్రాథమిక పాఠశాలలకు 10,000 ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జాలి రాఘవరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి, లక్కిరెడ్డి ఆదిరెడ్డి, అప్పాల అశోక్ హుజురాబాద్ సైదాపూర్ ఇల్లందకుంట మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు



మాధవరావు,భాగ్యరేఖ,సహోదర్,రమేష్,మురళి, జయప్రకాష్, సాంబమూర్తి, దామోదర్ రెడ్డి,సంజీవరెడ్డి, ప్రవీణ్,ప్రమోద్ రాధారాణి ,మమత తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
9 జూలై 2025



# వైద్య సేవల్లో ప్రభుత్వ ఆసుపత్రి దూసుకెళ్తోంది

- జర్నలిస్టుల పరిశీలనలో నిజం వెలుగులోకి
- మహేశ్వరం ఆసుపత్రి సేవలపై రోగుల సంతృప్తి
- హాస్పటల్ సేవలు ప్రశంసనీయమన్న రోగులు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్నటువంటి.. ప్రభుత్వ ఆసుపత్రి పైన కొంతమంది వ్యక్తులు బురదజల్లే ప్రయత్నాలు చేస్తే వెంటనే సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో హాస్పటల్ లో ఉన్న వైద్యులను సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.వైద్యం పొందుతున్నటువంటి ప్రతి ఒక్కరూ హాస్పటల్లో డాక్టర్స్ గాని నర్సులు గాని అందరూ చాలా బాగా చూసుకుంటున్నారని తెలియ జేశారు. అంతేకాకుండా జర్నలిస్టులు అందరూ కలిసి హాస్పటల్ మొత్తం తిరిగి చూడడం అలాగే అక్కడ చూసినట్టయితే కొంతమంది తప్పుడు ప్రచారం ఏదైతే చేస్తున్నారో ఆ విధంగా ఏ ఒక్కటి లేదు దయచేసి ప్రభుత్వ ఆసుపత్రిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని జర్నలిస్టులు అందరూ కూడా తెలియ జేశారు. అనంతరం డాక్టర్లతో అక్కడ ఉన్నటువంటి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది, ఉదయం ఒకటే కాకుండా రాత్రివేళలా ఎలాంటి కేసులు వచ్చినా మేము చూస్తున్నా మని వాళ్లు స్పష్టం చేశారు ఈ యొక్క కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ ప్రజా తీర్పు పత్రిక యాదగిరి, సీనియర్ జర్నలిస్టు అన్వేషణ పత్రిక పద్మారావు మున్నూరు కాపు, సీనియర్ జర్నలిస్టు హైదరాబాద్ ఎస్టేట్ పత్రిక మహేష్ గౌడ్, పోలీస్ నిఘా సీనియర్ జర్నలిస్ట్ కిరణ్, మరియు మన సాక్షి గొంతుక, నేటి సాక్షి,రాయల్ పోస్ట్, జర్నలిస్టులో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ఎవరైనా సరే ఆస్పటల్ దగ్గరికి వచ్చి ఎలాంటి హడావిడి చేయాలని చూసినా వెంటనే పోలీస్ సిబ్బందికి లేదా మాకు తెలియజేయాలని డాక్టర్లకు సూచించడం జరిగింది.

# ప్రయాణీకులు భద్రతే ప్రభుత్వ మొదటి లక్ష్యం

- జగన్ రెడ్డి హయాంలో ఆర్టీసీ వ్యవస్థ భ్రష్టు పట్టింది
- అద్దంకి నుంచి మెట్రో నగరాలకు కొత్త బస్సు సర్వీసులు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**నేటి సాక్షి ప్రతినిధి (అద్దంకి) జూలై 08 :** సామాన్య ప్రజానీకానికి ఆర్టీసీని దగ్గర చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇందులో భాగంగానే కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే రాష్ట్ర వ్యాప్తంగా 1500 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. అద్దంకి బస్ స్టాండ్ నుంచి తిరుపతికి ఒక ఎక్స్ ప్రెస్ సర్వీస్, శ్రీశైలానికి రెండు ఎక్స్ ప్రెస్ సర్వీసులు, హైదరాబాద్ కు 2 సూపర్ లగ్జరీ సర్వీసులతో కలిపి మె-ంత్తం ఐదు బస్సులను రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తో కలిపి మంగళవారం నాడు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అద్దంకి డిపోకు మొత్తం 20 కొత్త బస్ లు కేటాయించినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఇప్పటి వరకు 7 బస్సులు నియోజకవర్గం ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. మిగిలినవి కూడా త్వరలోనే అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. అదే విధంగా అద్దంకి బస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి రవాణాశాఖామాత్యులు రాంప్రసాద్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఈ మేరకు స్పష్టం చేశారు. దీనితో అద్దంకి నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వెళ్లే సర్వీసులకు ఏసీ బస్సులను కేటాయించాలని రవాణ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రయాణికుల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి గొట్టిపాటి చెప్పారు. 13 లక్షల కిలోమీటర్లకు పైబడి ప్రయాణించిన అన్ని ఆర్టీసీ బస్సులను కొత్త వాటితో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలకు సుమారు 2000 కొత్త బస్సులు కేటాయించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

**వ్యవస్థలన్నీ సర్వ నాశనం....**

గత ఐదేళ్లలో ఒక్క కొత్త బస్సునూ కొనుగోలు చేయని వైసీపీ ప్రభుత్వం... ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని మోసపూరిత దొంగ మాటలతో ఉద్యోగుల ఓట్లు వేయించుకుందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ చర్యలతో ఉద్యోగులు తీవ్రంగా నష్ట పోయారని ఆరోపించారు. ఆర్టీసీతో పాటు రాష్ట్రంలోని అన్ని వ్యవస్థల్నీ వైసీపీ నేతలు నాశనం చేశారని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే... ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వస్తున్నామని మంత్రి గొట్టిపాటి చెప్పారు. పింఛన్లు, మూడు గ్యాస్ సిలండర్లతో పాటు ఇంట్లో ఉన్న విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకాన్ని అర్హులందరికీ అందజేసినట్లు వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా... తల్లికి వందనం కోసం ఒకే రోజు రూ.10,000 కోట్లను తల్లుల ఖాతాల్లో జమ చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని మంత్రి తెలిపారు.

**కూటమి హయాంలో గాడిన పడుతున్న వ్యవస్థలు...**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వ్యవస్థల్నీ గాడిలో పెడుతున్నారని బస్సుల ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న రవాణ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ఆర్టీసీని కూడా ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకు వస్తున్నారని తెలిపారు. ఆగస్ట్ 15వ తేది నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సేవలను అమలు చేస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికీ... పల్లె బస్సుల నుంచి హైటెక్ బస్సుల వరకు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. అనంతరం బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... 2006లో తాను ఆర్టీసీ ఎండీగా విధులు నిర్వహించే సమయంలో ఆర్టీసీని ప్రజలకు మరింత దగ్గర చేసే పల్లె వెలుగు సర్వీసులు ప్రారంభం అయ్యాయని గుర్తు చేశారు. అద్దంకి నుంచి మెట్రో నగరాలకు ఏసీ సర్వీసులను అందుబాటులోకి తీసుకు వస్తే అద్దంకి పరిసర ప్రాంత వాసులకు ఉపయోగంగా ఉంటుందని, దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని రవాణ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీ నారాయణ, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, భాష్యం ప్రవీణ్, కలెక్టర్ పి.అరుణ్ బాబుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఎస్టీ హాస్టల్ పునః ప్రారంభించాలి

**పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కి మెమోరాండం అందజేసిన విద్యార్థి సంఘాలు**




## గిరిజన కోచింగ్ సెంటర్ మార్చి, ఎస్టీ హాస్టల్ పునః ప్రారంభించాలి

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :**హన్మకొండ బాల సముద్రంలో ఉన్న గిరిజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన కోచింగ్ సెంటర్ వేరే చోట మార్చి, బాల సముద్రంలోని ఎస్టీ బాలుర హాస్టల్ పునః ప్రారంభించాలని పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే కి మెమోరాండం అందజేసినట్లు విద్యార్థి సంఘాల నాయకులు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడు తూ పశ్చిమ నియోజకవర్గం లో ఎస్టీ హాస్టల్ లేకపోవడంతో గిరిజన విద్యార్థులు చదువు కోవడానికి ఇబ్బందులు పడుతున్నారని,గిరిజన కోచింగ్ సెంటర్ వేరే చోట మార్చాలని, స్టేషన్ ఘనపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాల నుండి గెజిటెడ్ హెచ్ఎం డిప్యూటేషన్ కోచింగ్ సెంటర్లో పని చేస్తున్నా ప్రిన్సిపాల్ ను తొలగించాలని ఎమ్మెల్యేకి వివరించామని అన్నారు. అదే విధంగా చింతగట్టు, భట్టుపల్లి లో గిరిజన భవనాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని వినియోగం లోకి తీసుకొచ్చి గిరిజన కోచింగ్ సెంటర్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఐటిడిఏ పీఓ, డీటీడీవోకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఆశోక కాలనీలో ఉన్నా ఎస్టీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ భవనంలో నాలుగు రూంలు గిరిజన శాఖ కోచింగ్ సెంటర్ అభ్యర్థులు ఉపయోగించుకోవడం విద్యార్థులకు గదులు సరిపడక ఇబ్బందులు పడుతుంటే కూతవేటు దూరంలోని ఉన్న ఐటిడిఏ అధికారులకు కనిపించడం లేదా అని అన్నారు. గత పన్నెండు సంవత్సరాల నుండి డిప్యూటేషన్ పై ఐటిడిఏ కార్యాలయంలో, కోచింగ్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా యాదాద్రి జోన్ లో పని చేయాల్సిన గెజిటెడ్ హెచ్ఎం భద్రాద్రి జోన్ లో పైరవీలు చేసుకోని డిప్యూటేషన్ ఆర్డర్ తీసుకోని పని చేస్తున్నారని గుర్తు చేశారు. హన్మకొండ నగరంలో చదువు కోవడానికి వస్తున్న విద్యార్థులకు ఎస్టీ పోస్ట్ మెట్రిక్ కాలేజీ హాస్టల్లో అడ్మిషన్ ఇవ్వడం లేదని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి గిరిజన కోచింగ్ సెంటర్ వేరే చోట మార్చి, ఎస్టీ హాస్టల్ పునః ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీరా వెంకట్, బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భానోత్ భాస్కర్ నాయక్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచార కేసు లో నిందితుడి రిమాండ్

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ధర్మపురి మండలంలోని ఒక గ్రామానికి చెందిన 19 సంవత్సరాలు గల అమ్మాయి ని 10 రోజుల క్రితం వెలుగు గంగాధర్ అనే నిందితుడు అత్యాచారం చేయగా బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్సై ఉదయ్ కుమార్ కేసు నమోదు చేసి నిందితుడు వెలుగు గంగాధర్ ని సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహా రెడ్డి అదుపులోకి తీస్కొని రిమాండ్ కి తరలించటం జరిగింది. అని ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు

# జగన్మోహన్ రెడ్డి పర్యటనకు 500 మందికి మాత్రమే అనుమతి

**వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల)** :మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 9వ తేదీ చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం లో మామిడి కాయల యార్డ్ నందు మామిడి రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు ఈ కార్యక్రమానికి 500 మంది మాత్రమే అనుమతి ఉన్నది. లా అండ్ ఆర్డర్ సమస్య రాకుండా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండటానికి మరియు ఇతర జిల్లాల్లో జరిగిన కొన్ని సంఘటనల కారణంగా కార్యక్రమానికి వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనకుండా ఉంటే మంచిదని వెదురు కుప్పం ఎస్ఐ వెంకట సుబ్బయ్య తెలిపారు అలాగే శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలిగితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు కనుక వెదు-రుకుప్పం మండలం వైసిపినాయకులు, ప్రజా ప్రతినిధులు, మరియు కార్యకర్తలు పాల్గొనకుండా ఉండాలని వెంకట సుబ్బయ్య తెలిపారు.

# ప్రజల హృదయంలో చెరగని స్థానం వైయస్ రాజశేఖర్ రెడ్డి

**సుగువాసి బాలసుబ్రమణ్యం**



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పండగలగా జరుపుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఈరోజు ఇడుపులపాయ వైయస్ ఘాటు వద్ద మహానేతకు జయంతి వేడుకలు నిర్వహించడానికి వచ్చిన వైస్సార్ కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న సుగవాసి బాలసుబ్రమణ్యం మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారితో కలిసి వారి తండ్రి గారికి జయంతి శుభాకాంక్షలు తెలిపారు చరిత్రలో సృష్టిర స్థానం సాధించిన ఏకైక వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఒక దేవుడిగా ఆరాధించే వ్యక్తి రాజశేఖర్ రెడ్డి నిరుపేదలకు గూడు కల్పించి, ప్రజల ఆరోగ్యం కోసం 108 అంబులెన్స్ ను తీసుకువచ్చిన మహానుభావుడు ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజల్లో ప్రాణాలను నిలిపే మరో జన్మ కల్పించిన వ్యక్తి వైఎస్ జలయజ్ఞం ద్వారా రైతు కళ్ళల్లో ఆనందం చూసి ఎన్నో ప్రాజెక్టులు నిర్మించి రైతంగానికే పెద్దపీఠ వేశాడు ఉచిత విద్యను ప్రవేశపెట్టి నిరుపేద బిడ్డలు ఉన్నత విద్యను చదివి ఆ కుటుంబంలో వెలుగు నింపే విధంగా ఉచిత విద్యను తీసుకొచ్చారులి

# ఆసిఫాబాద్ జిల్లాకు రెస్క్యూ టీమ్ నూతన పరికరాలు



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి. జులై 8 :**ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో రెస్క్యూ టీమ్ నూతన బెలూన్ పడవ మరియు రెస్క్యూ టీమ్ కు సంబంధించిన పరికరాలను ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే. మరియు అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి జిల్లా ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్. ఐటిడిఎ పీఓ కుష్బూ గుప్తా గారు సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి రెస్క్యూ టీమ్ సభ్యులకు అందజేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఈ సందర్భంగా.ఎమ్మెల్సీ దండే విఠల్. మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లాలో ప్రమాదాలు జరిగినప్పుడు నీటిలో చిక్కున్నప్పుడు వారి ప్రాణాలు కాపాడటానికి ఎంతటి త్యాగానికైనా తెగించి వారిని కాపాడటానికి ఎంత రిస్కైన తీసుకునేదే రెస్క్యూ టీమ్ అని అన్నారు ఏదైనా నీటిలో చిక్కుకున్నప్పుడు సంబంధిత అధికారులకు సమాచారాన్ని అందించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండ విటల్. అన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# అర్హులైన వ్యక్తులను ఓటరుగా నమోదు చేయాలి

## సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణ మరియు మండల పరిధిలోని ఓటర్ల నమోదు మార్పులు, చేర్పులు, బిఎల్ఓ తదితర విషయాలపై మంగళవారం బూత్ లెవెల్ ఆఫీసర్స్, బూత్ లెవెల్ సూపర్వైజర్స్ కు జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి అమిత్ నారాయణ్ మాలెంపాటి మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలోని అధికరణ 324, 325, 326 ప్రకారము మరియు ఎన్నికల సంఘ నియమావళిని అనుసరించి 01/07/2025 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, అర్హత కలిగిన ఏ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయకుండా ఉండడం అనేది రాజ్యాంగ విరుద్ధమని, అందుకే జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి బిఎల్ఓ లకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, ప్రతి బిఎల్ఓ మీ ప్రాంతంలో ఉన్న అన్ని విషయాలపై సమగ్రమైనటువంటి అవగాహన కలిగి ఉండి ఫామ్ 6,7,8 లకు సంబంధించిన ఓటర్ల నమోదు పై అవగాహన ఏర్పరచుకొని క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని, పరిపూర్ణమైన ఓటర్ల జాబితాను నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శర్మ, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ గుడిపాటి కోటయ్య, పోలెబోయిన జనార్ధన్, అంబటి శ్రీను, గోవర్ధన్ రెడ్డి, సైదిరెడ్డి, ఉస్మాన్ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది సత్యనారాయణ, రామకృష్ణ, రవీందర్ రెడ్డి సూపర్వైజర్లు, బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** బైక్ అదుపుతప్పి ఒకరు మృతి చెందిన సంఘటన రామచంద్రాపురం మండలంలో చోటు చేసుకుంది పోలీసులు సమాచారం మేరకు చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం పచ్చికాపల్లం గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం ఆచ్చారి (50) తమ స్వగ్రామం నుంచి తిరుపతి కి బైక్ పై వెళుతూ గంగిరెడ్డి పల్లి తోక గుట్ట మలుపు వద్ద అదుపు తప్పి పడి స్పృహ కోల్పోయాడు వాహన దారులు గుర్తించి చికిత్స నిమిత్తం తిరుపతి రూయా ఆస్పత్రికి తరలించగా మార్గ మధ్యం లో ప్రాణాలు కోల్పోయారు దీంతో స్వగ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి

# అందుబాటులో సబ్సిడీ పై వరి విత్తనాలు



**నేటి సాక్షీ చెన్నూర్ టౌన్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతులకు సబ్సిడీ పై వరి విత్తనాలు చెన్నూరు వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని చెన్నూరు మండల వ్యవసాయ అధికారిని యామిని పేర్కొన్నారు. ఆర్ ఎన్ ఆర్ 15048రకం 40 బ్యాగులు, కేఎన్ఎం 1638రకం 80 బ్యాగులు, అందుబాటులో ఉన్నాయన్నారు. ఆర్ ఎన్ ఆర్ – 15048 రకం 25 కిలోల బ్యాగు పూర్తి ధర 1165 రూపాయలు కాగా సబ్సిడీ పై 665 రూపాయలకు రైతుకు వస్తుందని, అలాగే కె ఎన్ ఎం 1638రకం 25 కిలోల బ్యాగు పూర్తి ధర 1075 కాగా సబ్సిడీ పై 575 రూపాయలకు రైతుకు వస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. విత్తనాలు అవసరమున్న రైతులు పట్టా పాస్ పుస్తకము,ఆధార్ కార్డ్ తో చెన్నూరు వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 8 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం పదవీ విరమణ పొందిన స్థానిక ఉపాధ్యాయుడు సాలె భాస్కర్ ను ఘనంగా సన్మానించారు. స్థానిక మాజీ ఎంపీటీసీ ఉస్కిల్ల వెంకట రాములు ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ కు పూలమాలవేసి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని




**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** కార్మిక చట్టాలను హరించే విధంగా తీసుకొస్తున్న లేబర్ చట్టాలను రద్దు చేయాలని వివిధ డిమాండ్లతో దేశవ్యాప్తంగా చేస్తున్న సార్వత్రిక సమ్మెకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ యువజన సంఘం సంపూర్ణ మద్దతు తెలపడం జరుగుతుందని ఈ సమ్మెలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు మంగళవారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులుముడియం చిన్ని మాట్లాడుతూ..... కేంద్ర ప్రభుత్వం పని గంటల విధానాన్ని పెంచి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా గుర్తిస్తున్న నాలుగు లేబర్ కోడ్ల ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ దిశగా కేంద్రం అడుగులు వేస్తూ కారు చౌకగా ఆదాని అంబానీ లు అయిన కార్పొరేషన్ తెలుగు తాకట్టు పడుతున్నది ఉన్నారు విశాఖ ఉక్కును సైతం ప్రైవేటీకరణ చేస్తూ వేల కార్మికులు కుటుంబాలను రోడ్డున పడేసే ప్రయత్నం జరుగుతున్నదని అందుకు ఉదాహరణ విశాఖ ఉక్కు సొంత గనులు కేటాయించకపోవడం అన్నారు అంతేకాకుండా నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి అవన్నీ గాలి మాటలు లాగానే మిగిలిపోయాయి అన్ని చిన్న తరహా పరిశ్రమలను మూత వేసి నిరుద్యోగాన్ని ఇంకా పెంచేశాడు అన్నారు దేశంలో ఖాళీగా ఉన్న లక్ష ఉద్యోగాలను భర్తీ చేయకుండా కేంద్రం నిర్లక్ష్యం చేస్తున్నది అన్నారు అంతే కాకుండా విభజన హామీలు ఒక్కటి నేటీ కి అమలు చేయలేదన్నారు అందులో కడప ఉక్కు పరిశ్రమ ప్రధానమైనది అన్నారు ఒక పరిశ్రమ వస్తే ఇక్కడ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు లక్షలాది మందికి ఉద్యోగ ఉపాధి లభిస్తున్నది అన్నారు కానీ కేంద్రం కడప ఉక్కుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నది అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రానికి ఏమాత్రం తీసుకోకుండా పని గంటల విధానాన్ని ముందుగా పెంచడం దేశానికి నిదర్శనం అన్నారు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిలదీయకుండా ఊడిగం చేస్తున్నది అన్నారు విభజన హామీలు రాబట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు కావున కేంద్రం నిర్లక్ష్యానికి నేడు దేశవ్యాప్తంగా కార్మిక కర్షక రైతంగా వ్యవసాయ కార్మిక రంగాలు చేస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు డివైఎఫ్ఐ యువజన సంఘం మద్దతు తెలుపుతుందని ఈ సమ్మెలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్, పట్టణ నాయకులు ముడుమాల ఓబుల్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి వేడుకలు



- పాలనకు కొత్త అర్థం చెప్పిన నాయకుడు రాజన్న
- బీసీలకు పెద్దపీట వేసిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు

**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** రాయచోటిలో బిసి ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి. కేకులు కత్తిరించి. రాయచోటిలో పెద్ద ఎత్తున నిర్వహించారు.. బీసీలకు ఎస్సీ ఎస్టీలకు మైనార్టీలకు పెద్దపీట వేసిన నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు ఆయనను ఈరోజు పెద్ద ఎత్తున జోహార్ రాజన్నని జై జై బోనాలు పలుకుతూ ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్మన్ ఫయాజ్ భాషా. జడ్పిటిసి వెంకటేశ్వర రెడ్డి. మరియు బీసీ సోదరులు వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నాగరాజ యాదవ్. జిల్లా ఉపాధ్యక్షులు పల్లపు రమేష్. రాష్ట్ర Ult యూనియన్ కార్యదర్శి సంజీవయ్య. మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహ్మాన్. కౌన్సిలర్లు నరసింహారెడ్డి. గౌస్ ఖాన్. సలీం. సుగవాసి శ్యామ్. రియాజ్ 2. బుజ్జిబాబు. పట్టణ అధ్యక్షులు నవాజ్. ఖదీర్. ఇంతియాజ్. పలువురు పెద్ద ఎత్తున పాల్గొన్నారు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించి ఎన్నో ప్రాజెక్టు కట్టి రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన నాయకుడు డాక్టర్ వైయస్సార్ విద్యార్థులకైతేనేమి రైతులకైతేనేమి కర్షకులు కైతేనేమి కార్మికులకైతేనేమి వ్యాపారులకైతేనేమి ప్రతి ఒక్క సామాజిక వర్గానికి ప్రతి ప్రాంతానికి అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లిన నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు వారిని స్మరించుకుంటూ ఈరోజు. జయంతి వేడుకలు జరుపుకోవడం రాష్ట్ర ప్రజలకు ఎంతో ఆనందం. కానీ ఒక తీరని లోటు మిగిలిపోయినది బాధపడుతున్నారూ. ఆరోగ్యశ్రీ 108 104 సృష్టించి ఎంతోమందికి ప్రాణం పోసిన దైవం ఫీజ్ రీమెంట్ ఇచ్చిన విద్యాదాత జలయజ్ఞ ప్రదాత పేదలకు సొంతింటి కలలు నిజం చేసిన నాయకుడు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించి నాయకుడంటే ప్రజాసేవకుడని అర్థం చెప్పిన సైనికుడు శత్రువు సైతం మెచ్చుకునేలా పరిపాలన సాగించిన ప్రజా బంధువు రైతులకు ఉచిత విద్యుత్ రుణమాఫీ కల్పించి వ్యవసాయం అంటే దండగ కాదు పండగా చేసి చూపించిన రైతును రాజు చేసిన మారాజు రాజన్న పరిపాలనకు కొత్త అర్థం చెప్పిన రారాజు రాజన్న లిరాష్ట్ర ప్రజల గుండెల్లో ఇప్పటికీ గూడుకట్టుకున్న రారాజు రాజన్న ప్రజా సంక్షేమానికి కొత్త అర్థం చెప్పి. ప్రజలు డబ్బులేక ఏ ఒక్క పేదవాడి విద్యార్థి విద్య ఆగకూడదు అని ఫీజురీ మెంట్ అందించినాడు. ఏపేదవాడు వైద్యనికి డబ్బులు లేక చనిపోకూడదు అని ఆరోగ్యశ్రీ 108 104 సృష్టించిన సృష్టికర్త విద్యకు వైద్యానికి కొత్త రూపంపోసిన మహా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారులిఎప్పటికీ మరువని ఒక జ్ఞాపకం డాక్టర్ వైయస్సార్ గారు.

# ఘనంగా మహానేతకు జన్మదిన వేడుకలు

- వాడ వాడలా కేక్ కట్ చేసి సంబరాలు
- ప్రతి మండల కేంద్రంలో పేదలకు అన్నదానం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం 7.30 గంటల నుంచే ముందుగా తిరుపతి రూరల్ కుంట్రపాకం లో సర్పంచ్ శుభ పద్మనాభం రెడ్డి, మైనారిటీ నాయకులు కరిముల్లావళ్ళి,యువ నాయకులు అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు నివాళులు అర్పించి వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు అదేవిధంగా ఆయా గ్రామాల్లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చెపట్టారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో వైఎస్ఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పలు చోట్ల పేదలకు అన్నదానం చేసి వైఎస్ఆర్ పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. చంద్రగిరి మండల కేంద్రంలో భారీ కేక్ కట్ చేసిన నాయకులు జన్మదిన వేడుకలకు హాజరైన నేతలు, కార్యకర్తలతో కలసి అల్పాహారం వితరణ చేశారు. అలాగే పాకాల మండల కేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. అలాగే తిరుపతి రూరల్ మండలం లింగేశ్వరనగర్ పంచాయతీలో మహానేత వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి పేదలు అందరికీ అన్నదానం చేశారు. చంద్రగిరి, పాకాల, తిరుపతి రూరల్ మండలాల్లో జరిగిన వైఎస్ఆర్ జయంతి వేడుకలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరై పార్టీ నేతలు, కార్యకర్తలతో సరదాగా గడిపారు. అనంతరం మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆయా ప్రాంతాలకు చేసిన మంచిని గుర్తు చేసుకున్నారు.

### పండుగలా జన్మదిన వేడుకలు

మహానేత వైఎస్ఆర్ జన్మదిన వేడుకలను ప్రతి పంచాయతీలో పండుగలా జరుపుకున్నారు. మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విగ్రహాలు లేని చోట చిత్ర పటాలను ఏర్పాటు చేసుకున్న గ్రామస్తులు స్వీట్లు పంచుకుని వైఎస్ఆర్ ప్రజలకు చేసిన మంచి గురించి గుర్తు చేసుకున్నారు. మహానేత జన్మదినం సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నేతలు, కార్యకర్తలు ఆయా మండల కేంద్రాల్లో తమదైన శైలిలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా పర్యటించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాలు పంచుకుని పార్టీ నేతలు, కార్యకర్తలకు అండగా నిలబడ్డారు.